మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

ఆయిల్‌ఫామ్ చెట్లను పెంచి
రైతులు ఆర్థికంగా నిలదొక్కుకోవాలి...

తెలంగాణ ప్రభుత్వం రైతులను అన్ని రకాలుగా ఆదుకునేలా

సబ్సిడీ పరికరాలు అందించింది.. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

వనపర్తి ప్రతినిధి,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

ఆయిల్‌ఫామ్ చెట్లను పెంచి రైతులు ఆర్థికంగా నిలదొక్కుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం జిల్లా ఐడీఓసి సమావేశ మందిరంలో ఆయిల్ ఫామ్ మొక్కల సాగుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం రైతులను అన్ని రకాలుగ ఆదుకునేలా సబ్సిడీతో పరికరాలు అందించి ఆయిల్ ఫామ్ మొక్కలు సరఫరా చేస్తుందని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో 2831 ఎకరాలలో అల్ఫా మొక్కలు సాగు చేశారని ఈ ఏడాది 3వేల ఎకరాల వరకు ఆయిల్ ఫామ్ మొక్కలు సాగు చేసేలా వ్యవసాయ ఉద్యానవన అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.ఆయిల్ ఫామ్ తోటల సాగు చేయడం వల్ల రైతులకు ఎలాంటి నష్టం రాదని అందులో అంతర్పంటగా వేరుశనగ, ఇతర కూరగాయల పంటలు సాగు చేయవచ్చునని కలెక్టర్ తెలిపారు. 2023-24 సంవత్సరంలో ప్రణాళిక ప్రకారంగా ఆయిల్ ఫామ్ తోటల సాగుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. డిజిటల్ క్రాప్ బుకింగ్, ప్రతీ వ్యవసాయ విస్తరణ అధికారి తన పరిధిలో 5మంది రైతులతో కూరగాయల సాగు ప్రోత్సహించాలని అన్నారుజ సేంద్రియ వ్యవసాయం, రైతు వేదికలను పూరినత స్థాయిలో వాడుకలోకి తీసుకురావాలని తెలిపారు. కస్టమ్ హైరింగ: సెంటర్ లను పూర్తి స్థాయిలో వినియోగించడం రైతులకు వాటిపై అవగాహన కల్పించాలని సూచించారు. ఆయిల్ ఫామ్ సాగు ప్రోత్సహించి ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారికి నిర్దేశించిన 150 ఎకరాల లక్ష్యాన్ని సాధించాలని అన్నారు. ఉపాధి హామీ పథకం కింద అమలులో ఉన్న వ్యవసాయ పథకాలపై అవగాహన కల్పించాలని అన్నారు. పీఎం కిసాన్ పథకానికి అర్హులైన రైతుల ఈ కేవీసీ త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. మల్బరీ సాగు కూరగాయల సాగు ప్రోత్సహించాలని కలెక్ట్ తెలిపారు. ఈ సమావేశంలో ఉద్యాన పట్టు అధికారి సురేష్, అగ్రికల్చర్ అధికారి సుధాకర్ రెడ్డి, మార్కెటింగ్ అధికారి సర్వాన్ సింగ్, నర్సింలు, జిల్లా వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులలో మేథమేటిక్
భయాన్ని పోగొట్టాలి :కలెక్టర్ కోయ శ్రీహర్ష

నారాయణపేట ప్రతినిధి,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : పదవ తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థుల్లో గణితంపై ఉన్న భయాన్ని పోగొట్టగలిగితే తనలో నమ్మకం పెరిగి మిగిలిన సబ్జెక్టుల్లో మంచి ఫలితాలు సాధస్తారని కలెక్టర్ సూచించారు. మంగళవారం మధ్యాహ్నం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని పదవ తరగతి గణితం బోధిస్తున్న ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. వచ్చే పదవ తరగతిలో గణితంలో ఎంతమంది 10 జిపిఎ సాధించనున్నారు. సి.డి గ్రేడ్‌లో ఉన్న విద్యార్థులకు మంచి మార్కులతో ఫలితాలు సాధించడానికి ఎలాంటి పాఠ్య ప్రణాళిక చేస్తున్నారో ఒక్కో పాఠశాల వారిగా సమీక్ష నిర్వహించారు. విద్యార్థులలో పరీక్షల భయాన్ని పోగొట్టాలని, అందుకు గణతంపై పట్టు సాధించడం చాలా ముఖ్యమైనదన్నారు. విద్యార్థులు పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు.ప్రతిరోజు ఒక్కోప్రశ్న 10మార్కులు, 6మార్కులు, 4 మార్కులు, 2 మార్కులు గల 22మార్కుల స్లిప్ టెస్టు పెట్టాలని, ఏరోజుకు అదేరోజు పేపర్ దిద్ది ఏవిద్యార్థి ఏప్రశ్న తప్పుగా రాశారు. ఎక్కడ తప్పు జరిగిందో వివరించి చెప్పి తప్పు పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు. పదవ తరగతి పరీక్షలకు ఇంకా 40 రోజులు మిగిలి ఉన్నాయని ఇవి చాలా అమూల్యమైన సమయం అని తెలిపారు. ఈ 40 రోజుల్లో ప్రత్యేక తరగతులు, ప్రత్యేక కార్యాచరణతో నిర్వహించాలని ఆదేశించారు. ఏ పాఠశాలలో ఎంతమంది ఎ,బి,సి,డి గ్రేడ్ విద్యార్థులు ఉన్నారో అడిగి తెలుసుకున్నారు. ఏ ఒక్క విద్యార్థి సి.డి గ్రేడ్‌లలో ఉంచటానికి వీలు లేదన్నారు. ఈ 40 రోజులను సద్వినియోగం చేసుకుని వీటి ఫలితాలు పరీక్షా ఫలితాల్లో కనిపించాలని సూచించారు. ప్రతి విద్యార్థిని మంచి సిజిపిఎతో పాస్ అయ్యే విధంగా చూడాలన్నారు. స్వతహాగా విద్యార్థులు ప్రోగ్రెస్ తయారు చేయాలన్నారు. ప్రత్యేక క్లాసులు నిర్వహణ సమయంలో విద్యార్థులకు స్నాక్స్ ను ఏర్పాటు చేయాలని విద్యార్థులకు మొదటగా పరీక్ష పేపర్ విధానాన్ని వారికి తెలియజేయాలన్నారు. ఒక వాట్సాప్ గ్రూప్ చేసుకుని ఏ ఉపాధ్యాయునికైనా మంచి ఆలోచనలు వస్తే గ్రూప్‌లో అందరితో పంచుకోవాలని సూచించారు.సమావేశంలో జిల్లా విద్యాధికారి లియాఖత్ అలీ, పద్మ నళిని, రాజేష్‌కుమార్, గంగాధర్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న కలెక్టర్

మన ఊరు మన బడి
పనులను వేగవంతం చేయాలి

ఉపాధి హామీ కూలీల సంఖ్య పెంచాలి: కలెక్టర్ రవి నాయక్

మహబూబ్‌నగర్ ప్రతినిధి,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త : మన ఊరు మన బడి పథకం కింద చేపట్టిన పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ రవి నాయక్ ఆదేశించారు. మంగళవారం ఆయన మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండల కేంద్రంలోని తాసిల్దార్,ఎంపీడీవో కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధరణి విభాగాన్ని తనిఖీ చేసి ఇప్పటి వరకు వచ్చిన పరిష్కరించిన దరఖాస్తులు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై తాసిల్దార్ బక్క శ్రీనివాసులు ద్వారా అడిగి తెలుసుకున్నారు. రికార్డులను తనిఖీ చేసి, ఎప్పుడు జాగ్రత్తగా ఉంచాలని చెప్పారు. ఉపాధి హామీ పథకం కింద ఎంత మంతి పని చేస్తున్నారని కలెక్టర్ ఆరా తీయగా అధికారుల 34మంది అనని తెలుపడంతో సంఖ్యను పెంచాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ ఏఈ సురేశ్‌తో మన ఊరు మన బడి కింద ఎన్ని పాఠశాల పనులు చేపట్టారని అడిగారు. ఏఈ వేపూర్‌లో పనులు పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉందని వివరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బాలరాజు, ఎంపీటీసీ కల్పన,కో ఆప్షన్ సభ్యుడు మన్నన్ ఎంపీడీవో ధనుంజయగౌడ్, తాసిల్దార్ శాలువాతో కలెక్టర్‌ను సన్మానించారు.

కార్యాలయాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్ రవినాయక్

ధరణి పోర్టల్ ఎలా ఉంది...

లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడిన కలెక్టర్ రవి

మహబూబ్‌నగర్ ప్రతినిధి,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త : ధరణి పోర్టల్ ఎలా ఉందని, భూమి క్రయ విక్రయాలు సక్రమంగా జరుగుతున్నాయా అంటూ లబ్ధిదారులతో కలెక్టర్ ముఖాముఖీ మాట్లాడారు. మంగళవారం ఆయన మహ్మదాబాద్ తాసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. భూమి సక్సెషన్ విషయమై మహ్మదాబాద్‌కు చెందిన అంజిలమ్మ కార్యాలయానికి రాగా, ఆమెతో కలెక్టర్ మాట్లాడగా తన భర్త చనిపోయాడని భూమిని కూతురు పేరు మీద చూయడానికి కార్యాలయానికి వచ్చినట్లు ఆమె వివరించింది. ధరణి పోర్టల్ బాగుందా, ఎలా జరుగుతుంది,భర్త భూమికూతురుపై చేస్తున్నారా సవ్యంగా జరుగుతున్నదా అని కలెక్టర్ ప్రశ్నిం చారు. తాసిల్దార్ కార్యాలయంలో ఎలాంటి ఇబ్బంది లేదని, పనులు త్వరగా జరుగుతున్నాయని ఆమె వివరించింది. కలెక్టర్ వెంట తాసిల్దార్ ఆంజనేయులు, ఎంపీవో శంకర్ నాయక్ ఉన్నారు.

లబ్ధిదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ రవినాయక్

అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్..!

వివరాలు వెల్లడించిన మహబూబ్‌నగర్ ఎస్పీ నరసింహ

మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త : 10న రాజాపూర్ మండల కేంద్రంలోని ఏటీఎంలో చోరీ చేసిన నిందితులను పట్టుకున్నట్లు మహబూబ్‌నగర్ ఎస్పీ నరసింహ వెల్లడించారు. ఈమేరకు మంగళవారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. వివరాల్లోకి వెళ్తే..ఈనెల 10 రాజాపూర్ మండల కేంద్రంలో టాటా ఇండి క్యాష్ ఏటీఎంలో రూ.7లక్షల82వేల300 రూపాయలు దొంగిలించారు. ఈమేరకు కేసు నమోదు చేసిన పోలీసులు - మిగతా2లో..

వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ నరసింహ

అంతిమ యాత్రలో పాల్గొన్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

అలంపూర్,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : వడ్డేపల్లి మండలం కొంకల గ్రామంలో సోమవారం రాత్రి లివర్ వ్యాధి వల్ల స్వేరో విద్యార్థి నేపాల్ మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా. ప్రవీణ్‌కుమార్ మంగళవారం కొంకల గ్రామంలోని వారి స్వగృహానికి వెళ్లి నేపాల్ పార్థివ దేహానికి పూలాల వేసి అంతిమ యాత్రలో పాల్గొని వారికి నివాళులర్పించారు. వారి కుటుంబానికి, బంధువులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారందరిని ఆయన ఓదార్చారు.బీఎస్పీ నాయకులు జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు ఎం.సి కేశవరావు,అలంపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు బి.మహేష్, నియోజకవర్గ ఉపాధ్య క్షులు యామని సుంకన్న, నియోజకవర్గం ఇంఛార్జి కనకం బాబు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అంతిమ యాత్రలో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

పాల్యూషన్ ఉందంటే...
నేనే రానియ్యా..!

- భూమి, నీరు పొల్యూషన్ అయితుందంటే పొల్యూషన్ బోర్డు అనుమతులి ఇస్తుందా..
- పిల్లల భవిష్యత్తుపై చిల్లర రాజకీయం చేయొద్దు
- ఎలక్ట్రికల్ బ్యాటరీ కంపెనీతో 10వేల మందికి ఉద్యోగం
- వందలాది మందికి పరోక్షంగా ఉపాధి..
- నెలాఖరుకు మంత్రి కేటీఆర్ చేతులమీదుగా ప్రారంభిస్తాం
- దివిటిపల్లి ఐటీ పార్క్‌ను విద్యార్థులతో కలిసి సందర్శించిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్

ఐటీ పార్క్ వద్ద విద్యార్థులతో మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త : దివిటిపల్లి ఐటీ పార్క్‌కు చుట్టుపక్కల 3,4 కిలోమీటర్ల దూరంలో కర్వెన,ఉదండాపూర్ లాంటి పెద్ద పెద్ద ప్రాజెక్టులు ఉన్నాయని, భూమి, నీరు పొల్యూషన్ అయితుందంటే పొల్యూషన్ బోర్డు అనుమతులి ఇస్తుందా అని పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ప్రశ్నించారు. అసలు పొల్యూషన్ ఉందంటే తానే పరిశ్రమను జిల్లాకే రానియ్యనని మంత్రి స్పష్టం చేశారు. మంగళవార దివిటిపల్లి ఐటీ పార్క్‌ను మహబూబ్‌నగర్‌లోని వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులతో కలిసి సందర్శించారు. కంపెనీ ఏర్పాటుతో జరిగే లాభాలను, ఉద్యోగావకాశాలను, ఉద్యమ విషయాలను మంత్రి విద్యార్థులకు కూలంకషంగా వివరించారు. అనంతరం మీడియాతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. మహబూబ్‌నగర్ పట్టణానికి సమీపంలో దివిటిపల్లి వద్ద 400ఫైగా ఎకరాల్లో నిర్మిస్తున్న ఐటీ, ఎనర్జీ పార్క్‌ను నెలాఖరుకు మంత్రి కేటీఆర్ చేతులమీదుగా ప్రారంభిస్తామని వెల్లడించారు. సమైక్య రాష్ట్రంలో తీవ్ర అన్యాయానికి గురైన మహబూబ్‌నగర్‌ను సీఎం కేసీఆర్ సహకారంతో అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోతున్నామని తెలిపారు. స్థానికంగానే ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతోనే దివిటిపల్లి వద్ద 4ఎకరాల్లో, లక్ష చదరపు అడుగుల్లో నిర్మిస్తున్న ఐటీ టవర్‌లో దేశ విదేశాల నుంచి అనేక సాఫ్ట్‌వేర్ కంపెనీలను ఏర్పాటు చేయనున్నామన్నారు. ఇక్కడే స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేసి స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు కల్పించే చర్యలు తీసుకుంటున్నామన్నారు. రూ.వేలకోట్ల పెట్టుబడితో 10వేల మందికి ప్రత్యక్షంగా వేలాది మందికి పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే లిథియం గిగా ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇకపై ఉపాధికి ఇతర ప్రాంతాలకు వలస వొళ్లొద్దన్నారు. కాలుష్య కారకమైన పెట్రోల్,డీజిల్ వాహనాలకు ప్రత్యామ్నాయమైన ఎలక్ట్రిక్ వాహనాలకు అవసరమైన లిథియం బ్యాటరీలను అందించే దివిటిపల్లి పరిశ్రమ ప్రపంచంలోనే మూడోదని వివరించారు. కానీ ప్రతిపక్షాలు కొందరు దుష్ప్రచారం చేస్తూ ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. ఈ ప్రాంతం రూపురేఖలు మార్చే భారీ పరిశ్రమ వస్తుందంటే సంతోషించాల్సింది పోయి పాడు చేయాలని చూస్తున్నారని అన్నారు. దివిటిపల్లికి సమీపంలోనే కర్వెన, ఉదండాపూర్ రిజర్వాయర్లు ఉన్నాయని ఒక వేళ నిత్యం పరిశ్రమ వల్ల కాలుష్యం వస్తుందంటే ప్రభుత్వం అనుమతి ఎలా ఇస్తుందని ప్రశ్నించారు. అభివృద్ధి నిరోధకులకు ప్రజలు, యువత తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు. పేదలు కూడా దర్జాగా జీవించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. విదేశాల్లో స్థిర పడిన వారితో త్వరలోనే వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి వారిని ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేసేలా అన్ని రకాల వసతులు, ప్రోత్సాహకాలు అందిస్తామని తెలిపారు. త్వరలో జర్మనీ అక్కడి తెలంగాణ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి ఇక్కడ పెట్టుబడులు పెట్టేలా ఒప్పిస్తామన్నారు. మహబూబ్‌నగర్ ప్రాంతమే కాకుండా ఉమ్మడి జిల్లా మొత్తం బాగుపడుతుందని, ఉపాధి అవకాశాలు అందరికీ లభిస్తాయన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రహమాన్, మాజీ చైర్మన్ రాజేశ్వర్, జేపీఎన్‌సీఈ రవికుమార్, మున్సిపల్ చైర్మన్ నర్సింహులు,బీఆర్ఎస్ నాయకులు సుదీప్‌రెడ్డి, అంజద్, శేఖర్, రామకృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

గ్రామాలలో పనులను వేగవంతం చేయాలి..

ఇటిక్యాల,ఫిబ్రవరి28 ప్రభాతవార్త:రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయగా అట్టి పనులను ప్రజాప్రతినిధులు,అధికారుల ఆధ్వర్యంలో వేగవంతం చేయాలని జిల్లా జడ్పీచైర్‌పర్సన్ సరిత అన్నారు.మంగళ వారం మండల కేంద్రంలోని మండల పరిషత్ హాలులో ఎంపిపి స్నేహ శ్రీధర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథులుగా జడ్పీ చైర్‌పర్సన్ సరిత, జడ్పీటిసి హనుమంత్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు వారి ఎజెండాను చదివి సభ్యులకు వినిపించారు. ఈ సందర్భంగా మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు జైచంద్రారెడ్డి, సర్పంచ్‌లు గోవర్ధన్‌రెడ్డి, ఎర్రన్న, మల్లన్న, ఈదన్న సమావేశంలో మాట్లాడుతూ కొన్ని నెలల కిందట ప్రభుత్వం పంచాయతీలకు ఇచ్చిన డిజిటల్ కీలు వెనక్క తీసుకుందని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏ పని చేయాలన్నా నిధులు లేక ఇబ్బందులు పడుతున్నామని ఉన్న నిధులతో గ్రామాభివృద్ధికి పాటుపడుతామన్నా డిజిటల్ కీలు లేక సర్పంచ్‌లు,పంచాయతీ కార్యదర్శులు ఏమి చేయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.ఇదే విషయమై మండల పంచాయతీ అధికారి భాస్కర్ యాదవ్ వివరణ ఇస్తూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పంచాయతీల డిజిటల్ కీలు తీసుకున్నామని జిల్లాపంచాయతీ ఉన్నతాధికారుల ఆధీనంలో ఉన్నాయని వివరణ ఇచ్చారు. ఇదే సందర్భంగా గ్రామాలలో తాగునీటి కొరత ఉందని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన సిసి రోడ్లకు నిధులు మంజూరు కావడం లేదని రైతుబంధు 11 ఎకరాల నుండి 15 ఎకరాల దాకా రైతుల అకౌంట్లో జమ కావడం లేదని పెద్దదిన్నె గ్రామంలో మధ్యలో రైల్వే ట్రాక్ ఉన్నందువల్ల అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతూ ఉండడంతో రోడ్డు సౌకర్యం లేక వృద్ధులు దాటి వెళ్లలేక రేషన్ బియ్యం కోసం అవస్థలు పడుతున్నారని ఎస్సీ కాలనీ వైపు నాలుగు రోజులపాటు బియ్యం పంపిణీ చేసేవిధంగా చూడాలని సర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి అధికారులను కోరారు. ఖాళీగా ఉన్న అంగన్‌వాడి హెల్పర్ పోస్టులు, భర్తీ చేయాలని సర్పంచ్‌లు జయచంద్రరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి మాట్లాడారు. అంతేకాక మొగిలిరావల్ చెరువు గ్రామంలో క్రీడా ప్రాంగణానికి ఏర్పాటు చేసిన స్థల వివాదం నెలకొందని 80 శాతం మేర పనులు చేపట్టిన లాభం లేకుండా పోయిందని గతంలో పట్టదారులుగా ఉన్న రైతులు ఇబ్బందులకు గురి చేస్తూ మాపై దౌర్జన్యానికి పాల్పడుతున్నారని అలాగే గ్రామానికి కొత్త రేషన్ డీలర్ ఏర్పాటు చేయాలని సర్పంచ్ రాజు సభలో మాట్లాడారు. మరి కొంతమంది సభ్యులు వారి గ్రామాలలో నెలకొన్న సమస్యలపై సభ దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ సరిత మాట్లాడుతూ సర్పంచ్‌ల డిజిటల్ కి విషయము జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద చేపట్టిన పనులకు ఎంపి రికార్డుల విషయంపై టెక్నికల్ అసిస్టెంట్లకు వేస్తున్న రికవరీపై కూడా కలెక్టర్‌తో మాట్లాడతానని జడ్పీ చైర్మన్ సభ్యులకు వివరించారు.

సర్వసభ్య సమావేశంలో సభ్యులు అడిగిన సమస్యలకు అధికారులు సమస్యలు పరి ష్కరించే విధంగా చూడాలని కోరారు. సమావేశంలో ఎంపి డిఓ రాఘవ, ఎంపిఓ భాస్కర్ యాదవ్, ఎంఈఓ రాజు, డా. మమత, సూపరింటెండెంట్ రమాదేవి, ఏఈ పాండురం గారావు, ఎపిఎం శోభారాణి, ఎంపిటిసిలు వెంకటేశ్వరమ్మ, మల్లేష్, కేశన్న, సర్పంచ్‌లు జయచంద్రారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, మధునాయుడు, అయ్యమ్మ, మల్లన్న, రాజు, ఈదన్న పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ సరిత,జడ్పీటిసి, ఎంపిపి

సభలో మాట్లాడుతున్న సర్పంచ్‌లు

పరిశ్రమలకు అనుమతులు సకాలంలో ఇవ్వాలి

అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్

గద్వాల ప్రతినిధి,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : పరిశ్రమలకు అనుమతులు సకాలంలో ఇవ్వాలని అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సమావేశం హాలులో టిఎస్ ఐపాస్, డిఐపిసిపై పరిశ్రమల శాఖ, ఆర్టీఓ, ఎస్సీ కార్పోరేషన్‌అధికారులతో సమీక్షసమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా అదనపుకలెక్టర్ మాట్లాడుతూ టీప్రైడ్‌పథకం కింద 12 మంది ఎస్సీ లబ్దిదారులు,ఒకరు ఎస్టీ లబ్దిదారుడికి మంజూరు చేయడం జరిగిందని, ఈ పథకం కింద పురుషులకు 35శాతం, స్త్రీలకు 45శాతం సబ్సిడి మంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ యాదగిరి, ఆర్టీఓ పురుషోత్తంరెడ్డి, ఎస్సీ కార్పోరేషన్ ఇడి రమేష్‌బాబు, టిఎస్ ఐపాస్ మేనేజర్ శ్రీనివాసులు, డిఐపిసిఐ కో ఆర్డినేటర్ సోమశేఖర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

ఘనంగా సైన్స్ సంబురాలు..

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:జాతీయ సైన్స్ సందర్భంగా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు సృజనాత్మకతతో 135 ప్రయోగాలు ప్రదర్శించడం జరుగుతుందని, సైన్స్ ఫెయిర్‌ను గౌరవ జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రయోగాలను డీఈఓ జిల్లా సైన్స్ అధికారి ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కుర్మయ్య అధ్యక్షతన వహించి పిల్లలు ఏడాది కాలంలో నేర్చుకున్న సైన్స్ అంశాలను ప్రయోగాల రూపంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే పరిసరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, వినూత్నంగా ఆలోచన చేయాలని సృజనాత్మకంగా ప్రయోగాలు చేస్తూ భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగాలని సూచించారు.కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, హన్మంత్‌రెడ్డి, సురేష్‌బాబు, శ్రీలత, భారతి, సుదర్శన్ తదితరులు ఉన్నారు.

ప్రయోగాలను తిలకిస్తున్న డీఈఓ

ఆకస్మికంగా పెద్దమందడి

పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి..

విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్నందున ఎస్సై హరిప్రసాద్‌కి ఛార్జ్ మెమో జారీ....

పెద్దమందడి,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: పెద్దమందడి పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ లో నమోదైన కేసులు, నేరస్థుల అరెస్ట్ కోసం పెండింగ్ కేసులు, స్టేషన్ రికార్డ్స్ తదితర విషయాలను ఎస్సై హరిప్రసాద్ ని అడిగి తెలుసుకున్నారు. పరిశీ లనలో రికార్డ్స్ నిర్వహణ, కేసుల పట్ల విచారణ సరిగ్గా చేపట్టనందున ఎస్ఐ హరిప్రసాద్ కి ఛార్జ్ మెమో జారీ చేయడం జరిగింది. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పారదర్శకంగా విచారణ చేపట్టి ప్రజలకు భరోసా కల్పిం చాలని, బాధితుల సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. విధులను బాధ్యతగా నిర్వర్తించాలని పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

పెద్దమందడి పోలీస్ స్టేషన్ రికార్డ్స్ తనిఖీ చేస్తున్న ఎస్పీ రక్షిత కె.మూర్తి

రెండు పడకల గృహ నిర్మాణం కలయేనా.?

- మరోసారి మోసం చేసేందుకే కుట్రలు
- డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

వంగూరు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:పేదలకు రెండు పడకల గృహాలను నిర్మించి గూడు లేని పేద ప్రజలను ఆదుకుంటానని ఎన్నికల ముందు ప్రగల్భాలు పలికిన బీఆర్ఎస్ నాయకుల మాటలు నీటి మూటలుగానే మిగులుతున్నాయని డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆరోపించారు. మంగళవారం వంగూరు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో నాయకుల్లో మరోసారి అధికారం దక్కించుకోవాలని అధికార దాహంతో ప్రజలకు మాయమాటలు చెప్పి మరోసారి మోసం చేసేందుకు కల్లబొల్లి మాటలు చెబుతున్నారే తప్ప ఇచ్చిన హామీలను నేరవేర్చడంలో విఫలమవుతున్నారని ఆయన పేర్కొన్నారు. 2014,2018 ఎన్నికల ముందు డబుల్ బెడ్‌రూం ఇండ్లను నిర్మించేందుకు రూ.7లక్షలు, రూ.5లక్షలను అందిస్తామని ప్రసంగాలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సొంత జాగా ఉంటే రూ.3లక్షలు గూడు నిర్మాణానికి కల్పిస్తామని బూటకపు మాటలు చెబుతున్నారే తప్ప ఏ ఒక్కటి కూడా ప్రజలకు ఉపయోగపడే విధంగా నిర్ణయాలు తీసుకోవడం లేదని ఆయన అన్నారు. ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి కల్పించి రాష్ట్రంలో నిరుద్యోగ వ్యవస్థను నిర్మూలించేందుకు కృషి చేస్తామన్న ప్రభుత్వ మాటలు అమలుకు నోచుకోవడం లేదని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు గత ప్రభుత్వాల్లో 2,3 తేదీల్లో - మిగతా2లో..

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక

స్వచ్ఛ సర్వేక్షన్‌లో పారిశుధ్య పనులు...

కల్వకుర్తి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా మంగళవారం కల్వకుర్తి పట్టణంలో ప్రత్యేక పారిశుధ్య పనులు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, కమిషనర్ ఆశిత్ కుమార్, ఏఈ శివకృష్ణలు నీటి సరఫరా సిబ్బంది, పారిశుధ్య సిబ్బందితో పట్టణంలోని మెయిన్ రోడ్డులు శుభ్రం చేయించారు. మరియు పట్టణ ప్రజలు ఎవ్వరు కూడా రోడ్డుపై చెత్త వేయకూడదని కోరారు. పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న గృహముల దగ్గర రోడ్డుపై ఇసుక, ఇటుకలు, సీకులు వంటి మెటిరీయల్స్ వేయకూడదని తెలియజేశారు.ఎవరైన నిర్మాణ పనులకు సంబంధించిన మెటిరీయల్స్‌ను రోడ్డుపై వేసుకుంటే వారికి జరిమానాలు విధిస్తామన్నారు. కార్యక్రమంలో ఎన్విర్వాన్మెంట్ ఇంజనీయర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, నీటి సరఫరా సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

క్లాస్‌మెట్ క్లబ్ ఆధ్వర్యంలో పుస్తకాల వితరణ

కల్వకుర్తి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:కల్వకుర్తి క్లాస్‌మెట్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ డేను పురస్కరించుకొని శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యార్థులకు జాతీయ నాయకులు, సంఘ సంస్కర్తల జీవిత చరిత్ర పుస్తకాలను క్లబ్ అధ్యక్షులు బాదం రాఘవేందర్, క్లబ్ సభ్యులతో కలిసి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ సైన్స్ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. దానితో పాటు ఎన్నో సామాజిక సమస్యల పరిష్కారానికిసైన్స్ మూలాధారమని, ప్రపంచ దేశాల శ్రేణిలో భారత్ అగ్రగామీగా నిలవడంలో సైన్స్ యొక్క ప్రాముఖ్యతను ఉటంకించారు. భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించడంలో శాస్త్రవేత్తల కృషిని, శాస్త్ర సాంకేతిక రంగాల పాత్రను కొనియాడారు. పుస్తకాలను బహుకరించిన కలిమిచెర్ల రాఘవేందర్‌కు క్లబ్ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ జిల్లా ఉపాధ్యక్షులు నర్సి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీ కృష్ణ మోహన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

అమరవాయిలో పౌరహక్కులదినం

మల్దకల్,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : అమరవాయి గ్రామంలో మంగళవారము గ్రామ పంచాయతీ కార్యాలయంలోని పౌరహక్కుల దినోత్సవం జరిగింది. కార్యక్రమానికి ఆర్ఐ నాగిరెడ్డి హాజరై మాట్లాడుతూ గ్రామంలో అంటరానితనము, రెండు గ్లాసుల పద్దతి, దేవాలయ ప్రవేశం, ఎస్సీ, ఎస్టీలపై కేసులు తదితర వాటిపై చర్చించారు. గ్రామంలో అందరు కలిసి మెలిసి ఉన్నారని, ఎలాంటి శాంతి భద్రతలకు ఆటంకాలు లేవని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ చదువుకోవాలని, అంటరానితనము, రెండు గ్లాసుల పద్దతి రూపుమాపవచ్చన్నారు. సమావేశంలో సర్పంచ్ పద్మమ్మ, ఎంపిటిసి గోపాల్‌రెడ్డి, మండల పరిషత్ సూపరింటెండెంట్ పెద్ద నరసన్న, ఆశ వర్కర్లు, అంగన్‌వాడి టీచర్లు తిమ్మమ్మ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రెండు పడకల గృహ నిర్మాణం కలయేనా.?

మొదటి పేజీ తరువాయి భాగం...

జీతాలు వారి ఖాతాల్లో జమయ్యేవని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో 12వ తేదీ దాటిన కూడా జీతాలు ఖాతాల్లో జమ కాకపోవడం వల్ల ఉద్యోగులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల పై ఎన్నో అనుచిత వ్యాఖ్యలు చేశారు కానీ బీఆర్ఎస్ ప్రభుత్వంలో 2 పడకల ఇంటిని నిర్మించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తామని ప్రసంగాలు చేశారే తప్ప రాష్ట్రంలో ఎక్కడైన ఒక్క 2 పడకల ఇళ్లను నిర్మించి పేదలకు అందించారా అని ఆయన ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు రాష్ట్ర ప్రభుత్వం చెప్పే మాటలను నమ్మి మరోసారి మోసపోవద్దని ఆయన అన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని, గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రతి వర్గానికి న్యాయం జరిగిందని, ప్రతి పౌరుడు ప్రభుత్వ పథకాలను ఆస్వాధించారని ఆయన పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రం, అచ్చంపేటలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసి రాష్ట్ర ప్రజలకు న్యాయం చేస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పండిత్‌రావు, నాయకులు మొగులయ్య, క్యామ మల్లయ్య, శివశంకర్, చంద్రశేఖర్, సత్యనారాయణ, జనార్ధన్ తదితరులు ఉన్నారు.

సిఎల్ఆర్ క్రికెట్ టోర్నమెంట్

జడ్చర్ల,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : సిఎల్ఆర్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 2ను మంగళవారం జడ్చర్ల మున్సిపల్ ఛైర్‌పర్సన్ లక్ష్మి రవిందర్ చేతుల మీదుగా డా.బి.ఆర్ అంబేద్కర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ప్రారంభించారు. అనంతరం టాస్‌వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులు ఈ టోర్నమెంట్ ద్వారా తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలన్నారు. కార్యక్రమంలో 3వ వార్డు కౌన్సిలర్ దేశావలి సతీష్‌కుమార్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాలాది రాంమోహన్ పరమటయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలు మెరుగుపడాలి

చాగాపురం పాఠశాలను తనిఖీ చేసిన డిప్యూటి సీఈఓ ముసాయిదా బేగం

ఇటిక్యాల,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థినీ, విద్యార్థుల సామర్థ్యాలు మెరుగుపరిచేలా ఉపాధ్యాయులు బోధన చేయాలని జిల్లా పరిషత్ డిప్యూటి సీఈఓ ముసాయిదాబేగం అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చాగపురం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను డిప్యూటి సీఈఓ, జిల్లా బాలల సాంఘిక సంక్షేమశాఖ అధికారి ముసాయిదాబేగం ఆకస్మికంగా సందర్శించడం తనిఖీ చేయడం జరిగింది.ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింహస్వామి ఆధ్వర్యంలో తరగతి వారిగా విద్యార్థుల సామర్థ్యంను పరిశీలించారు. అందులో ముఖ్యంగా 10వ తరగతిలో గణిత విభాగానికి చెందిన త్రికోణమితి పాఠ్యాంశాన్ని విజయభాస్కర్ బోధిస్తుండగా విద్యార్థుల రెస్పాన్స్ చూసి ఆనందం వ్యక్తం చేశారు. అదేవిధంగా బాల్య వివాహాలు గూర్చి విద్యార్థులకు అవగాహన కల్పించారు.చిన్నారులు బాగా చదువుకోవాలని సూచన చేసి ఉపాధ్యాయుల హాజరును పరిశీలించారు. మధ్యాహ్న భోజనం మెనూను పరిశీలించారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

జడ్చర్ల,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక డా.బి.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైన్స్ దినోత్సవం కార్యక్రమాన్ని ఫిజికల్ సైన్స్ డిపార్టుమెంట్ ఆదర్శంగా ఘనంగా నిర్వహించారు. దినోత్సవాన్ని పురస్కరించుకుని గత మూడు రోజులుగా విద్యార్థులు సైన్స్ ఫెయిర్, శాస్త్రవేత్తల వేష భాషణ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. సిహెచ్ అప్పియ చిన్నమ్మ మాట్లాడుతూ నేటి సమాజంలో సైన్స్ పాత్ర ముఖ్యమైనది విద్యార్థులు పరిశీల శక్తిని పెంపొందించుకుని పరిశోధన రంగం వైపు దూసుకెళ్లాలని అన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు సర్ సివి రామన్ కృషిని పొగిడారు. భౌతిక శాస్త్ర విభాగాధిపతి ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ మన చుట్టు జరిగేది సైన్స్ అని, రామన్ కీలకత్వాన్ని చక్కగా వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులు, వివిధ శాస్త్రవేత్తల వేషధారణలో రావడం గొప్ప అలంకరణగా నిలిచింది. కార్యక్రమంలో డా. కె. మంజుల, ఉదయ్‌కుమార్, డా.కె. మంజుల, హెచ్ఓడి కామర్స్ అధ్యాపకులు రామకృష్ణ, కంప్యూటర్ సైన్స్, మాధవిలత, మ్యాథమెటిక్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాగోస బిజెపి భరోసా కార్నర్ సమావేశం..

అడ్డాకుల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : అడ్డాకల్ మండలం కందూరు గ్రామంలో శక్తి కేంద్రం ఇంఛార్జి మున్నూరు రమేష్,గట్టు మల్లేష్‌ల ఆధ్వర్యంలో బూత్ 84,85,86,87,88లో ప్రజాగోస బిజెపి భరోసా, శక్తి కేంద్రం కార్నర్ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతికుమార్, పార్లమెంట్ కన్వీనర్ పవన్‌కుమార్‌రెడ్డి,దేవరకద్ర నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి ఎగ్గని నర్సింలు, సుదర్శన్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈసందర్భంగా బండారి శాంతికుమార్ మాట్లాడుతూ మనకు నీళ్లు, నిధులు,నియామకాలు,చదువుకున్న యువతకు ఉద్యోగాలు వస్తాయనుకుని ఎంతో మంది ఆత్మ బలిదానాలు చేసుకుని తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకుంటే అవన్ని కల్వకుంట్ల కుటుంబానికే వెళ్లాయి. కానీ మన బ్రతుకులు ఏమి మారలేదని అన్నారు. బస్సు ఛార్జీలు, మద్యం ధరలు, ఇంటి టాక్సులు, కరెంటు బిల్లులు అధికంగా పెంచి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. రైతుబంధు పేరుతో రైతులకు సబ్సిడిలు ఎత్తేశాడు. పండించిన పంటకు మద్దతు ధర కూడా సరిగ్గా లేదని అన్నారు. పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు, దళితులకు మూడు ఎకరాలు భూమి, రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తా అని ఇచ్చిన హమీలు ఏమీ నెరవేర్చలేదని అన్నారు. మనం కడుతున్న పన్నులను కేవలం కెటిఆర్, హరీష్‌రావు నియోజవర్గాలలోనే ఇస్తున్నారని అన్నారు. దేవరకద్ర నియోజకవర్గం బిజెపి ఇంఛార్జి ఎగ్గని నర్సిములు మాట్లాడుతూ నరెంద్ర మోడీ ఇస్తున్న

మట్లాడుతున్న బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతికుమార్

పాల్గొన్న బిజెపి కార్యకర్తలు

పథకాలను తెలంగాణలో ప్రవేశపెట్టకుండా కెసిఆర్ అడ్డుపడుతున్నారని అన్నారు. నరెంద్రమోడీ పేద కుటుంబం నుంచి వచ్చినవారే కాబట్టి పేద ప్రజలు ఎవ్వరు అనారోగ్యంతో బాధపడవద్దని ఆయుష్మాన్ భారత్ పథకం తీసుకొచ్చారని అన్నారు. ఈ పథకంలో ప్రతి వ్యక్తికీ 5 లక్షల వరకు ఉచితంగా వైద్యం పొందవచ్చని అన్నారు. నరెంద్రమోడీ కరోనా వచ్చినప్పటి నుండి ప్రతి వ్యక్తికి 5 కిలోల బియ్యం నేటివరకు ఉచితంగా ఇస్తున్నారని అన్నారు. కానీ కెసిఆర్ ఇచ్చే 5 కిలోల బియ్యం కూడా ఇవ్వడం లేదని అన్నారు. గ్రామాల్లో వీధిలైట్లు, రోడ్లు, వైకుంఠధామాలు, పల్లె ప్రకృతి వనాలు ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలన్ని నరెంద్రమోడీ ప్రభుత్వమే చేస్తుందని అన్నారు. అలాగే ఉజ్వల పథకం ద్వారా మహిళలకు ఉచితంగా గ్యాస్ స్టౌలు కూడా మోడీ ప్రభుత్వం ఇచ్చిందని అన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం దేశంలో సుకన్య సమృద్ధి యోజన, ఫసల్ భీమా, సురక్ష భీమా ఇలాంటి 350 రకాల పథకాలను పేదల కోసం ప్రవేశపెట్టిందని అన్నారు. కార్యక్రమంలో రవిందర్‌రెడ్డి, శంకర్, కొత్త కృష్ణయ్య, రాకేష్, రాఘవేంద్ర, మల్లేష్, మండల నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

నవీన్ కుటుంబానికి అండగా ఉంటా...

-తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుంది. -జిల్లా జెడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్

కల్వకుర్తి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:హైదరాబాద్‌లోని అబ్దుల్లాపూర్ మెట్ సమీపంలో ఘోరంగా హత్యకాబడిన నవీన్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటానని నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్ పేర్కొన్నారు. సోమవారం రాత్రి చారకొండ మండల పరిధిలోని వంకరాయితండాలోని నవీన్ కుటుంబాన్ని జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్ పరామర్శించి భరోసా ఇచ్చారు. ఎదిగిన కుమారుడిని కోల్పోయిన శంకర్‌నాయక్ బాలాజీసింగ్‌ను హత్తుకొని కన్నీంటి పర్యంతమయ్యారు. శంకర్‌ను మనోధైర్యంగా ఉండాలని సూచించారు. అనంతరం బాలాజీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబాలకు ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. నవీన్ కుటుంబానికి ప్రభుత్వం ఎళ్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు.

నవీన్ తండ్రి శంకర్‌నాయక్‌ను పరామర్శిస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్

విద్యార్థుల్లో, యువకుల్లో మానవీయ విలువలు నేర్పాలి...

నేటి పోటీ ప్రపంచంలో అధ్యాపకులు, తల్లిదండ్రులు విద్యార్థులకు, యువకులకు మానవీయ విలువల అంశాలపైన ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఠాకూర్ బాలాజీసింగ్ సూచించారు. విద్యార్థులు తమ స్నేహితుల మధ్య, కుటుంబ సభ్యుల మధ్య ఇలాంటి మానవ సంబంధాలు కొనసాగించాలో చిన్నప్పటి నుంచే నేర్పాలని ఠాకూర్ బాలాజీసింగ్ పేర్కొన్నారు. ఒక విద్యార్థి తన మిత్రుడిని అతి క్రూరంగా చంపడమనేది ఆ విద్యార్థి యొక్క మానసిక పరిస్థితి సరిగ్గా లేని యెడల సరైన కౌన్సిలింగ్ ఇప్పించేందుకు చూడాలని ఆయన సూచించారు. శంకర్‌ను పరామర్శించిన వారిలో పీఏసీఎస్ చైర్మన్ గుర్వయ్య, గజ్జె యాదయ్య, నాయకులు యాం శ్రీనివాస్, ఎంఈఓ సర్దార్‌నాయక్, మహిపాల్‌నాయక్, స్వేరో రామస్వామి, కౌన్సిలర్ బాలునాయక్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు నవోదయ పోటీ పరీక్షల పుస్తకాల పంపిణీ

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:విద్యార్థులు అంబేద్కర్ చూపిన మార్గాన్ని అనుసరిస్తూ ఉన్నతంగా రాణించాలని ఎస్పీ మనోహర్ అన్నారు. నవోదయ జ్యోతిబాపూలే సోషల్ వెల్ఫేర్ గురుకుల్లో విద్యార్థులకు మేవా ఆధ్వర్యంలో పోటీ పరీక్షల పుస్తకాలను అందించారు. ఈ కార్యక్రమానికి ఎస్పీ మనోహర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ లాల్‌లు హజరై ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న బాలి బాలికలకు పుస్తకాలను అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులకు మెటిరీయల్స్ అందించిన మాల ఉద్యోగుల సభ్యులను అభినందించారు. విద్యార్థులు పుస్తకాలు మంచిగా చదువుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా అవతరించిన భారతదేశానికి రాజ్యాంగం రచించి దిక్సూచిగా నిలబడిన బాబాసాహెబ్ అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకొని చదువులో రాణించాలని విద్యార్థులకు సూచించారు. పోటీ పరీక్షల మెటిరీయల్స్‌కు సంబంధించిన 100 పుస్తకాలను అందించిన హోండా షోరూం కిరణ్, కృష్ణ, మేవా ఆధ్వర్యంలో 400 పుస్తకాలు అందించిన మేవా సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుధాకర్‌లాల్, జిల్లా అధ్యక్షులు కూన గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి తగిలి వెంకటపతి, గౌరవ అధ్యక్షులు రిటైరు ప్రధాన ఉపాధ్యాయులు ప్రభాకర్, మేవా కోధికారి కోటేశ్వర్, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి రమేష్‌రెడ్డి, మేవా సభ్యులు గడ్డం బాలరాజు, కుమార్, శ్రీనివాసులు, జయన్న, తగిలి శ్రీనివాసులు, సామ రమేష్, తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు పోటీ పరీక్షలు పుస్తకాలు అందజేస్తున్న దృశ్యం

నిత్యావసర సరుకులు బ్లాక్ చేసిన అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

- నాగర్‌కర్నూల్ అదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:నిత్యావసర సరుకు లు, ఆహార పదార్థాలు నాణ్యమైన ఐఎస్ఐ మార్క్ కలిగిన సరుకులను ఎమ్మార్పీ ధరల్లోనే వినియోగదారులకు అందించాలని అదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్ హోల్‌సెల్, రిటైల్ వ్యాపారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో హోల్‌సెల్ మరియు రిటైల్ కిరాణం మరియు ట్రేడర్స్ డీలర్లతో ధరల నియంత్రణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఐఎస్ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్స్ సర్టిఫైడ్ చేసిన నాణ్యమైన నిత్యావసర ఉత్పత్తులను మరియు ఎమ్మార్పీ ద్వారానే ప్రతి వినియోగదారులకు అందించాలన్నారు. నిత్యవసర సరుకులను బ్లాక్ చేస్తే అధిక ధరలకు వి క్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి కిరాణంలో నిత్యవసర సరుకుల ధరల పట్టికను అందుబాటులో ఉంచాలన్నారు. బియ్యం, చక్కెర, పప్పు దినుసులు, నూనెలు నిత్యవసర సరుకులను ఎక్కడి నుంచి తెచ్చుకుంటున్నారు, ఎంత స్టాక్ ఉంది, ఎంత ధరల్లో విక్రయిస్తున్నారు అనే వివరాలను రిజిస్టర్‌ను తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు. నిత్యావసర సరుకులు, ఆహార పదార్థాలు కల్తీ చేసి విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రజలకు నాణ్యమైన ఎమ్మార్పీ ధరల్లో నిత్యావసర సరుకులు అందించేందుకు ప్రతి కిరాయి వ్యాపారాలు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి మోహన్‌బాబు, డీఎం సివిల్ సప్లై బాలరాజు, మార్కెటింగ్ అధికారి బాలమణి, వ్యవసాయ శాఖ ఏడీ కనకరాజు, హోల్‌సెల్ మరియు రిటైల్ కిరాణం ట్రేడర్స్ దారులు తదితరులు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్

మనిషిని చీకట్లో నుంచి వెలుగులోకి తీసుకెళ్లే సాధనమే సైన్స్

వేదవాని పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

నమూనాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

గద్వాల ప్రతినిధి,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : గద్వాల పట్టణంలోని వేదవాని పాఠశాలలో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు స్వీయ ఆలోచనా ప్రతిభతో విజ్ఞానపరమైన సైన్స్, గణితావిష్కరణలను ప్రదర్శించారు. తరగతుల వారిగా పాఠశాల ఆవరణలో సైన్స్ ఉపాధ్యాయుల పర్యవేక్షణలో చిన్నారులు తయారు చేసిన ప్రాజెక్టులు ప్రదర్శించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల హెచ్ఎం ఓమేష్ మాట్లాడుతూ సైన్స్‌ను ప్రపంచానికి చాటిన మహనీయుడు డా. సివి రామన్ అని అన్నారు. అనంతరం సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మనిషిని చీకట్లో నుంచి వెలుగులోకి తీసుకెళ్లే సాధనమే సైన్స్ అన్నారు.సివి రామన్ గొప్పదనాన్ని విద్యార్థులకు వివరించారు. సర్ సివి రామన్ 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరించిన సందర్భంగా అదే రోజును భారత ప్రభుత్వం జాతీయ సైన్స్ దినోత్సవంగా ప్రకటించిందని విద్యార్థులకు వివరించారు. ఆయన పరిశోధనకు 1930 నోబెల్ బహుమతి కూడా వచ్చిందన్నారు. తమ పాఠశాల విద్యార్థులు కూడా అంతటి ప్రతిభా పాటవాలతో విజ్ఞానాన్ని ఆభరణంగా ధరించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. పాఠశాల విద్యార్థులు పాల్గొనడం వల్ల విద్యార్థుల్లో శాస్త్రవిజ్ఞానం పెరుగుతుంది. భవిష్యత్తులో వారి లక్ష్యాలను సాధించడానికి సహకరిస్తుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుమన,రేణుక, లక్ష్మి, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

సివి రామన్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం

అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్..!

మొదటి పేజీ తరువాయి భాగం...

విచారణ మొదలుపెట్టగా, పంజాబ్ రాష్ట్రం భటిండా జిల్లాకు చెందిన గుర్‌గగన్‌సింగ్,భూపేందర్‌సింగ్,రష్‌పాల్, సందీప్‌సింగ్ కేసులో ప్రధాన నిందితులుగా గుర్తించారు. భూపేందర్‌సింగ్ బ్యాచ్‌లర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్ పూర్తి చేసి మెషిన్‌లపై నైపుణ్యం కలిగి గత 15 ఏండ్లుగా ఏటీఎం టెక్నీషియన్‌గా పని చేస్తున్నాడు. ఆదాయం తక్కువగా ఉండడంతో ఏటీఎంల నుంచి సాఫ్ట్ వేర్ సాయంతో డబ్బులు దొంగిలించాలని నిర్ణయించుకున్నాడు. ఏటీఎం మెషిన్‌లో నగదు పెట్టే సమయంలో ఉపయోగించే పాస్వర్డ్ తెలుసుకునేందుకు అట్టి పాస్వర్డ్‌ను వీడియోల ద్వారా తెలుసుకునేందుకు నేర్చుకున్నాడు. ఫిబ్రవరి 10న మధ్యాహ్నం 2.30గంటల సమయంలో బ్యాంక్ అధికారులు ఏటీఎంలో క్యాష్ లోడ్ చేసి వెళ్లిపోయారు. వారు వెళ్లిన 10నిమిషాలకు నిందితులు ఏటీఎంలోకి వచ్చి అమర్చిన వీడియో ద్వారా అతనికి మొబైల్‌కు వచ్చిన పాస్వర్డ్‌ను ఉపయోగించి క్యాష్ బాక్స్‌ను తెరిచి రూ.7లక్షల82వేల300 తీసుకొని మళ్లీ అట్టి బాక్స్‌ను క్లోజ్ చేశారు వారి ఫార్చునర్ వెహికిల్‌లో వెళ్లిపోయారు. మంగళవారం ఉదయం ఫార్చునర్ వెహికిల్ తీసుకొని గుర్‌గగన్‌సింగ్,భూపేందర్‌సింగ్ బాలానగర్ మండల కేంద్రంలోని ఏటీఎం వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్నారు. అదే సమయంలో రాజాపూర్ ఏటీఎం దొంగతనానికి ఉపయోగించిన కారును కూడా క్రైం బ్రాంచ్ పోలీసులు గుర్తించడంతో వాళ్లను విచారించగా తాము పంజాబ్‌కు చెందిన వాళ్లని చెప్పడంతో జడ్చర్ల సర్కిల్ ఆఫీస్‌కు తీసుకొచ్చి విచారించగా రాజాపూర్,సంగారెడ్డి,నల్లగొండలోని చిట్యాల ఏటీఎంలల్లో తామే దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారు.గతంలో పంజాబ్,రాజస్థాన్,ఛండీగడ్ రాష్ట్రాల్లో ఏటీఎం దొంగతనాలు చేసి 2012లో జైలుకు వెళ్లిన చరిత్ర ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. నేర పరిశోధనలో డీఎస్పీ మహేశ్,సీసీఎస్ డీఎస్పీ లక్ష్మణ్, జడ్చర్ల సీఐ జములప్ప, ఎండీ ఇష్తేకార్ అహ్మద్,బాలానగర్, రాజాపూర్ ఎస్సైలు,పీసీలు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో 3 సిమెంట్ కూర్చీలు..

కల్వకుర్తి,ఫిబ్రవరి28 ప్రభాతవార్త:కల్వకుర్తి పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ప్రజల సౌకర్యార్థం మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో 3 సిమెంట్ కూర్చీలను ఏర్పాటు చేశారు. మంగళవారం ఆర్ఐ రాఘవేందర్ సమక్షంలో సిమెంట్ కూర్చీలను మిత్ర ఫౌండేషన్ సభ్యులు సిమెంట్ కూర్చీలను అందించారు. ప్రజల సౌకర్యార్థం కూర్చీలు అందజేసిన మిత్ర ఫౌండేషన్ అధ్యక్షులు, సభ్యులను తహసీల్దార్ కార్యాలయ అధికారులు అభినందించారు.

అతిథి అధ్యాపకుల కొరకు ధరఖాస్తుల ఆహ్వానం..

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ నెల్లికొండలోని ప్రభుత్వ డిగ్రీ పీజీ సైన్స్ కళాశాలలో గణిత సబ్జెక్టులో బోధించుట కొరకు అభ్యర్థుల ధరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కమర్ షాజహన్ సుల్తాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఫీజీలో కనీసం 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి బోధన అనుభవం కలిగి ఉండాలని, పీహెచ్‌డీ లేదా నెట్/సెట్ గాని అర్హత కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందని, ఆసక్తి గల అభ్యర్థులు జిరాక్స్ సర్టిఫికెట్స్‌తో కళాశాలలో మార్చి2వ తేదీ వరకు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9491877502 నెంబరును సంప్రదించాలన్నారు.

పేదల జీవితాల్లో కంటి వెలుగు..

కల్వకుర్తి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:కంటి వెలుగుతో పేదల జీవితా ల్లో వెలుగులు నిండుతున్నాయ ని ఎంపీపీ సామ మనోహర చెన్నకేశవ అన్నారు. కల్వకుర్తి మండలం పంజుగుల గ్రామంలో మంగళవారం గ్రామ సర్పంచ్ పద్మ ఆంజనేయులు, వైద్య సిబ్బందితో కలిసి కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ సామ మనోహర చెన్నకేశవ

వనపర్తిలో రోడ్ల విస్తరణ పనులు పూర్తి చేయాలి

మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్

రోడ్డ విస్తరణలో ఇళ్లు కోల్పోయిన బాధితులతో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, కమిషనర్

వనపర్తి టౌన్,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: వనపర్తి పట్టణంలో జరుగుతున్న రోడ్లవిస్తరణ పనులు పూర్తి చేయించాలని మున్సిపల్ చైర్మెన్ గట్టుయాదవ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పట్టణంలో జరుగుతున్న రామాటాకీస్ దగ్గర రోడ్ల విస్తరణ పనులు మున్సిపల్ కమీషనర్ విక్రంసింహారెడ్డి, మున్సిపల్ చైర్మెన్ గట్టుయాదవ్‌లు కలిసి పరిశీలించారు. అనంతరం చైర్మెన్ గట్టు యాదవ్ మాట్లాడుతూ వనపర్తి జిల్లా కేంద్రంలో దశాబ్దాల కాలంగా రోడ్ల విస్తరణకు నోచుకోకపోవడంతో వనపర్తి జిల్లా కేంద్రం అభివృద్ధి పథంలో శరవేగంగా దూసుకుపోతుందని మంత్రి నిరంజన్‌రెడ్డి, ప్రజల సహకారంతో కర్నూల్‌రోడ్, కొత్తకోటరోడ్డు, రోడ్ల విస్తరణ పనులు పూర్తి చేస్తామని అన్నారు.

బెల్లం అమ్మకాలు వర్తక సంఘానికి అనుమతి లేదు

గోదాంలో నిల్వ ఉంచిన బెల్లం

వనపర్తి టౌన్,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: వనపర్తి పట్టణంలో వర్తక సంఘానికి బెల్లం అమ్మకాలు నిర్వహించాలని, వ్యాపారం చేయమని ఎక్సైజ్ శాఖ ఎలాం టి అనుమతులు ఇవ్వలేదని ఎక్సైజ్ సీఐ సుభాష్ చందర రావు తెలిపారు. వనపర్తి పట్టణంలో కిరాణం వ్యాపారులు సారా తయారు చేసే వారికి బెల్లం, నవగ్రహ, పటిక అమ్మితే కఠిన చర్యలు, కేసులు నమోదు చేస్తామని ఆయన తెలిపారు. బెల్లం అమ్మకాలపై ప్రభుత్వం ఎలాంటి నిషేదం విధించలేదని ఆయన తెలిపారు. వర్తక సంఘం బెల్లం అమ్మకాలు వ్యాపారం చేయడం పై గతంలో అధికారుల పై బీజేపీ నాయకులు జ్ఞానేశ్వర్ యాదవ్, బాలయ్య, జిల్లా కలెక్టర్ కు, ఎక్సైజ్ కమీషనర్‌కు, ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ వారికి ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోకపోవడం పై వర్తక సంఘం పట్టణంలో కిరాణం వ్యాపారులు రూ.50 కేజీ బెల్లం అమ్మాల్సింది కేజీ రూ.70నుండి, రూ.80 కి అమ్ముతూ ప్రజలను తప్పు తోవ పట్టిస్తున్నారని వారు పేర్కొన్నారు.

సృజనాత్మక శక్తిని వెలికి తీయడంలో సాంకేతిక పరిజ్ఞానం దోహదపడుతుంది

మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్

సైన్స్ ఫెయిర్‌ను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మెన్ వాకిటి శ్రీధర్

వనపర్తి టౌన్,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: వనపర్తి మున్సిపల్ పరిధిలోని శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ ను మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర, స్థానిక కౌన్సిలర్లు కాగితాల లక్ష్మీనారాయణ, పుట్ట పాకల మహేష్, కాగితాల గిరితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మెన్ మాట్లాడుతూ విద్యార్థులతో సృజనాత్మక శక్తిని వెలికి తీయడంలో సాంకేతిక పరిజ్ఞానం ప్రదర్శన కార్యక్రమాలు దోహదపడతాయని యాజమన్యాన్ని కొనియాడారు. చైతన్య పాఠశాల విద్యార్థి, విద్యార్థులు అనేక రకాల పరిశోధనలు కనిపెట్టి వారి పరిజ్ఞానాన్ని అనేక పరిశోధనల ద్వారా ప్రదర్శనలు నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులను, మాజమాన్యాన్ని అభినందించారు.కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కస్తూర్భా పాఠశాలను సందర్శించిన స్పెషల్ ఆఫీసర్

వీపనగండ్ల,ఫిబ్రవరి28 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని కస్తూర్భా బాలికల పాఠశాలను మంగళవారం స్పెషల్ ఆపీసర్ సుధాకర్ రెడ్డి సందర్శించి తగు సలహాలు ఇచ్చారు. స్కూలు ఆవరణలో పరిశుభ్రతను పరిశీలించి పలు రకాల సలహాలు ఇవ్వడం జరిగింది. పాఠశాలలోని టాయిలెట్లను అదేవిధంగా వంటశాల గదిని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని అన్నారు. ఈ సంవత్సరం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్పెషల్ తరగతులు నిర్వహించాలని అదే విధంగా వార్షిక పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధిసూత మంచి మార్కులతో ఫలితాలు వచ్చేట్లుగా ఉపాధ్యాయులు బోధిం చాలని ఆయన ఉపాధ్యాయులకు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వంగూరు నరసింహారెడ్డి, ఎంపీడీఓ కథలప్ప, సెక్ర నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

పాన్‌గల్,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: మండల పరిధిలోని మహ్మదాపూర్ గ్రామానికి చెందిన బాధిత కుటుంబాలకు స్థానిక సర్పంచ్ జయ రాములు సాగర్ ప్రభుత్వం నుండి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మంగళవారం అందజేశారు. గ్రామానికి చెందిన జి.యాదమ్మ కు రూ.9వేలు, వావిలాల కృష్ణయ్యరూ.11వేలు, జి.మన్నెమ్మ రూ.40,500ల విలువగల చెక్కులను అందజేశారు. చెక్కుల మంజూరుకు కృషి చేసిన మాజీమంత్రి జూపల్లి కృష్ణారావు లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ జయరామ్ సాగర్, బీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు గోవర్ధన్ సాగర్. శ్రీరాములు, రాములు తదితరులు ఉన్నారు.

అభివృద్ధి చేసిన అవినీతి చేసిన ప్రజలు గమనిస్తారు

టీడీపీ పట్టణ అధ్యక్షులు నందిమల్ల అశోక్

వనపర్తి టౌన్,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: అభివృద్ధి చేసినా అవినీతి చేసిన ప్రజలు గమనిస్తారని వనపర్తి పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు నందిమల్ల అశోక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుచరుల ప్రవర్తన అధి నాయకుల మీద ప్రభావం చూపుతుందని అధికారం శాశ్వతం కాదని ప్రతి పక్షాలను పలుచన చేస్తే సమయం సందర్భంగా వచ్చినప్పుడు పాతాళంలోకి తొక్కుతామని ఆయన తెలిపారు. ఆవు సేను మేసేనత దూడ గెట్టుమీద మెస్త దా, గమనించిమని చెబితే శత్రువులను చేసి వెంటనే కేసులు ఇది ప్రజా స్వామ్యమా నేడు ఒక్కలమే రేపు ప్రభంజనం, ఒక పార్టీని కించపరిచే ముందు మన మొదటి ప్రయత్నం గూర్చి మర్చిపోవద్దని పార్టీ నాయుడిదే రాబోవు ఎన్నికలలో విజయమన్నారు. కోట్లు సంపాదిస్తే మనం మన పిల్లలకు పరి మితం ప్రేమ ఆప్యాయతలు ప్రజల సొంతం అనిస్వార్థ నాయకుడే వనపర్తి లెజెండ్ అని ఆయన తెలిపారు. విలక్షణ రాకీయాలకు వేదిక వనపర్తి 2023 ఎన్నికల్లో వ్యక్తుల మధ్య పోటీ తప్ప పార్టీల మధ్య కాదని ప్రజల నిర్ణయం ఖరారు అయిందని అన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ రాజకీయాలలో వన పర్తి ప్రజల విలక్షణమైన తీర్పు ఇస్తారని, ఇది ఎన్నో సందర్భాల్లో నిరూపింత్మైందని, వ్యక్తిగత ప్రజయోజనాల కోసం రాజకీయాలు చేసే వారిని ప్రజలు అనుక్షణం గమనిస్తారని తెలిపారు. ఆత్మాభిమానమే ప్రజల కొలబద్ద, ఆత్మ భిమానం దెబ్బతింటే ప్రజలు క్షమించరని అన్నారు.

కూల్‌డ్రింక్స్‌షాపును ప్రారంభించిన ప్రశాంత్‌రెడ్డి

దేవరకద్ర,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: దేవరకద్రలో మంగళవారం స్వప్న కూల్‌డ్రింక్స్ షాపును టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కొండప్రశాంత్‌రెడ్డి ప్రారంభించారు. స్థానిక పాతబస్టాండు వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ కోప్షన్ సభ్యుడు ఫారూఖ్ అలి,నిర్వహకులు వహీద్‌అలి,ఇనాయత్‌అలిలతో పాటు కేపీఆర్‌యూత్ అధ్యక్షుడు రాజు,వాకిటి అంజనేయులు,కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞానశాస్త్రం పట్ల విద్యార్థులు ఆసక్తి పెంచుకోవాలి

విజ్ఞానశాస్త్రం పట్ల విద్యార్థులు ఆసక్తి పెంచుకోవాలి : ఎంపిపి కొమ్ము మధు

సైన్స్ మేళాను ప్రారంభిస్తున్న ఎంపిపి

తెల్కపల్లి,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: విజ్ఞానశాస్త్రం పట్ల విద్యార్థులు ఆసక్తిని పెంపొందించుకోవాలని ఎంపిపి కొమ్ము మధు అన్నారు. మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని కెకె రెడ్డి పాఠశాలలో సైన్స్ మేళాను పాలెం వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రొ॥ పి. సుశీలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి శాస్త్రీయ విజ్ఞానాన్ని పొందే విధంగా ఉపాధ్యాయులు తయారు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ప్రయోగాలను పరిశీలించి అభినందించారు. అదే విధంగా మండల కేంద్రంలో,పరిసర గ్రామాలలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు తయారు చేసి ప్రదర్శించిన సైన్స్ ప్రయోగాలు ఆకట్టుకున్నాయి. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు నిర్వహించిన సైన్స్ టాలెంట్ టెస్టు, ప్రయోగాలతో ముగ్గుల పోటీ, క్విజ్ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. సైన్స్ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపిటిసిలు ఆర్. రమేష్,లక్ష్మమ్మ, మండల రైతుబంధు అధ్యక్షులు జి.మాధవరెడ్డి, సింగిల్ విండో వైస్ ఛైర్మన్ మామిళ్లపల్లి యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ బాల గౌడ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. బాల స్వామి,ఎం. శ్రీనివాస్‌గౌడ్,కెకెరెడ్డి పాఠశాల కరస్పాండెంట్ కె. లక్ష్మారెడ్డి, పాఠశాలల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

సైన్స్ ప్రయోగాలను పరిశీలిస్తున్న ఎంపిపి

వనపర్తిలో ఘనంగా టైలర్స్ డే..

కేక్ కట్ చేసి టైలర్ మన్యంకి శుభాకాంక్షలు తెలుపుతున్న డీఎస్పీ ఆనంద్‌రెడ్డి

వనపర్తి టౌన్,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: వనపరినత జిల్లా మనుషుల అందాన్ని రెట్టింపు చేసే విధంగా దుస్తులు కుట్టింది టైలర్స్ డే సందర్భంగా సమాజ సేవకర్త ప్రేమ్ టైలర్ నానమోని మన్యం ఆధ్వర్యంలో టైలర్స్ డే సందర్భంగా కుట్టు మిషన్ రూపొందించిన సింగర్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. డీఎస్పీ ఆనంద్‌రెడ్డి కేక్ కట్ చేసి టైలర్లకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హెల్మెట్, అన్నదాన కార్యక్రమం చేశారు. అందరు హెల్మెట్ ధరించాలని బైక్‌లపై వెళ్తుంటే హెల్మెట్ లేక చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని అందరు హెల్మెట్ ధరించాలని అవగాన కొరకు హెల్మెట్ అన్నదాన కార్యక్రమని ప్రేమ్ టైలర్ మన్యం స్వచ్ఛందంగా సొంత డబ్బులతో ఈ కార్యక్రమం చేపట్టాడు. ఆదునిక పరిజ్ఞానం రూపుదిద్దుకున్న తరువాత బట్టలు కుట్టేందుకు ఒక సాధనం కనుక్కోవాలనే ప్రయోగాలు ఎన్నో జరిగాయి. ఎవరి ప్రయత్నం వారు చేశారు. అలా ఎన్నో ప్రయోగాల ఫలితమే కుట్టు మిషన్. ఆధునిక యుగంలో కుట్టుమిషన్ లేని జీవితాన్ని ఊహించగలమా? మొదట్లో కుట్టుపని అంతా చేతులోనే జరిగేది. అలా ఎంత సేపు కుడతాం? ఎన్ని బట్టలు కుడతాం? అందుకే ఐజాక్ మెరిట్ సింగర్ అనే సాదాసీదా వ్యక్తి ఇప్పుడు మనం వాడుతున్న కుట్టు మిషన్ ను రూపొందించాడు. మెరిట్ సింగర్ అక్టోబర్ 27, 1811న జన్మించాడె. సాధారణ మధ్యతగతి కుటుంబం. అమెరికలో న్యూయార్క్ పిట్స్‌టౌన్‌లో వాళ్ల నివాసం జర్మనీ నుండి వలస వచ్చిన విప్తవాత్మకమైంది. అతడి సంతానం సంఖ్య 24 మంది పిల్లలు అంటే అర్థం చేసుకోవచ్చు. వాళ్లం దరికి తిండి పెట్టడానికి డబ్బులు లేని పరిస్థితి ఇక బట్టలు ఎక్కడి నుండి కొనివ్వగలడు? ఏదైన పరిశోధన చేయాలనే ఆలోచలో ఉన్నప్పుడు పిల్లలు వారి అవసరాల ఆలోచనలు వచ్చేవట వాటి నుంచి తొందరగా బయట పడితేనే ఆవిష్కరణల బీద కాంసెంట్రేట్ చేయడలను అని భావించి సింగర్ ముందుగా తన 24మంది పిల్లలకు సరిపోను బట్టలు తయారు చేయాలని అనుకున్నాడు. సరిగ్గా అప్పుడే బోస్టన్ వెళ్లాడు. అక్కడ జాన్ ఎ.లెరో, షేర్‌బర్న్. సి.బ్లేడ్‌గేట్ దగ్గర ఉన్న కుట్టు పరికరాన్ని పరిశీలించారు. ఇలాంటిది ఏదైనా కనిపెడితే ముందు తన పిల్లలకు రకరకాల బట్టలు కుట్టి ఇవ్వొచ్చని ఎన్నో ప్రయోగాలు చేశారు. అతడి శ్రమ ఫలించి ప్రయోగం సక్సెస్ అయి కుట్టు మిషన్ ఆవిష్కృతమైంది. తన 64సంవత్సరాల వయసులో ఎంతో సంపదను పేరు ను కూడబెటట్టుకున్న సింగర్ ఇంగ్లండ్‌లో మరణించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మున్సిపల్ చైర్మెన్ గట్టుయాదవ్, మార్కెట్ కమిటీ చైర్మెన్ రమేష్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, వాల్మీకి సంఘనఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు లు కలిసి టైలర్లను సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై యుగంధర్ రెడ్డి, కౌన్సిలర్ మహేష్. సూర్యవంశం గిరి, టైలర్స్ శ్రీనివాసులు, నాగరాజు యాదవ్,ఎండి నయీమ్, మన్యం కుటుంబ సభ్యులు కావేరి, టైలర్లు తదితరులు పాల్గొన్నారు.

టైలర్లను సన్మానిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మెన్ రమేష్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్

అన్నదానం చేస్తున్న ప్రేమ్ టైలర్స్ మన్యం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దింపుదాం!

◆ ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి ◆ అంబరామలింగేశ్వరస్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

వెల్దండ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాలను గద్దె దింపి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేద్దామని ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గుండాల అంబరామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు హాజరైన వంశీచంద్‌రెడ్డికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దేవాలయ ఈఒ, ఆలయ అర్చకులు వంశీచంద్‌రెడ్డిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి స్వామి వారి తీర్థప్రసాదాలను అందించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, చౌదర్‌పల్లి ఎంపీటీసీ మోతిలాల్‌నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో దేశంలో మార్పు మొదలైందని, కేంద్రంలోని, రాష్ట్రం లోని ప్రభుత్వాలపై ప్రజలు అసహించుకుంటున్నారని, పేదోడి సంక్షేమాన్ని నడ్డి విరిచి ఆదాని, అంబాని, మై హోమ్స్ అధినేతలకు దేశ, రాష్ట్ర సంపదలను దోచిపెడుతున్నారని దుయ్యబట్టారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి, శ్రీపతి శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్, మట్ట వెంకటయ్యగౌడ్, చంద్రమోహన్‌రెడ్డి, నిరంజన్‌గౌడ్, పురుషోత్తంచారి, ముదిగొండ రమేష్, ఎర్ర శ్రీను,పర్వత్‌రెడ్డి,పుల్లయ్య,శ్రీకాంత్‌రెడ్డి,జోగయ్య, శ్రీనివాస్ యాదవ్, పాండునాయక్, కొండలుయాదవ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న చల్లా వంశీచంద్‌రెడ్డి

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

వనపర్తి టౌన్,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక వనపర్తి జిల్లా కేంద్రంలో లలిత పబ్లిక్ స్కూల్ లో విద్యార్థులకు సైన్స్ క్విజ్ కాంపిటిషన్ నిర్వహించడం జరిగింది. ఈ కాంపిటిషన్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానోపాధ్యాయులు రామకృష్ణారెడ్డి అందించారు. ఆయన మాట్లాడుతూ 1986లో నేషనల్ కౌన్సిల్ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజీ కమ్యూనికేషన్ ఫిబ్రవరి 28ను జాతీయ విజ్ఞాన దినోత్సవం గా ప్రకటించాలని భారత ప్రభుత్వాన్ని కోరిదని అన్నారు. భారతదేశం 1986 లో ఫిబ్రవరి 28న జాతీయ విజ్ఞాన దినంగా ప్రకటించారని అన్నారు.

ఫిబ్రవరి 28నే ఎందుకు..?

చంద్రశేఖర్ వెంకటరమణ రామన్ ఎఫెక్ట్ కనుగొన్న రోజైన ఫిబ్రవరి 28 ఆయన జ్ఞాపకార్తంగా జాతీయ విజ్ఞాన దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించింది. రామన్ ఎఫెక్ట్ ప్రభావం సముద్రపు నీటి పై సూర్యకాంతి పడినప్పుడు ఆ కాంతిలో నీలం రంగు ఎక్కువగా పరిక్షేపం చెంది మన కంటికి చేరడం వల్లనే సముద్రం నీలంగా కనిపిస్తుందని సి.వి.రామన్ సిద్ధాంతీకరించాడు. ఇలా ద్రవాలపైపడిన కాంతి కిరణాలు ఎలా పరిక్షేపంచెందు తాయో తెలిపే పరిశోధన ఫలితాన్నే రామన్ ప్రభావం అంటారు. కాంతి కిరణాలు ఒక ద్రవ పదార్థం పడినప్పుడు ఆ కాంతి పరిక్షేపం చెందుతుంది. అంటే కాంతి కిరణాల్లోని ఫోటాన్ కణాలే, ద్రవ పదార్థాల పరమాణువులపై పడి క్షేపం చెందుతాయి. చాలా ఫోటాన్లు పడేటపటి పౌన:పున్యంలోనే చెదిరిపోతే కొన్ని ఫోటాన్లు మాత్రం అంతకు తక్కువ పౌన: పున్యంతో పరిక్షేపం చెందుతాయి. అంటేపడిన కాంతిలో కొంతభాగం మాత్రం వేరే పౌన:పున్యంతో చెదురుతుంది. ఇదే రామన్ ఎఫెక్ట్ దీన్ని కనుగొన్నందుకు ఆయనకు 1930లో నోబెల్ బహుమతిని అందు కున్నారని విద్యార్థులకు సైన్స్ సెమినార్‌లు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

సైన్స్ ఫేర్‌లో పాల్గొన్న విద్యార్థులు

ఘనంగా సైన్స్ దినోత్సవ సంబరాలు..

వనపర్తి టౌన్,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: పట్టణంలో శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో సి.వి.రామన్ జయంతి అయిన సైన్స్ డేను ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, 1, 10వ వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు. విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీయడంలో సైన్ ఫెర్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ మల్లెంపాటి శ్రీధర్, కరస్పాండెంట్ మల్లెంపాటి శ్రీవిద్య, డిజీఎం సుధాకర్, ప్రిన్సిపల్ బాబు. ఆర్.ఐ రఘు, కోఆరినడనేటర్ మధు, డీన్ గోపి, సి.ఇంచార్జీ దేవేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పౌరుల హక్కులపై అవగాహన

పౌరహక్కుల గురించి అవగాహన కల్పిస్తున్న దృశ్యం

నారాయణపేట ప్రతినిధి,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో గ్రామాలలో పోలీసు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సివిల్ రైట్స్‌డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు, పోలీసులు ప్రతినెల చివరి రోజు సంయుక్తంగా వివిధ గ్రామాలలో ప్రజలకు, గ్రామ పెద్దలకు, యువకులకు, విద్యార్థులకు తమ హక్కుల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఎలాంటి మూఢనమ్మకాలు లేకుండా కుల,మత వర్గ బేదాలు లేకుండా అందరు సమానమే అని ప్రభుత్వ ఆస్తులు అందరికి సమానంగా వర్తిస్తాయని అందరు వాటిని సద్వినియోగం చేసుకోవాలని ప్రతి ఒక్కరు కలిసి మెలిసి భిన్నత్వంలో ఏకత్వంగా జీవించాలని సూచించారు.అలాగే రాజ్యాంగం కల్పించిన హక్కుల గురించి ప్రజలకు వివరించారు. గ్రామాలలో ప్రజల హక్కుల గురించి ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు ఉన్న ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకురావాలని వాటిని చట్ట ప్రకారం సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని అధికారులు ప్రజలకు తెలిపారు.కార్యక్రమంలో పోలీసు, రెవెన్యూ అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

వెల్దండ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మృతుల కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి భరోసా కల్పించారు. గత నెల 11వ తేదీన పోతేపల్లి గ్రామానికి చెందిన బైకాని యాదయ్య, కేశవులు, శ్రీను,లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన రామస్వామి రోడ్డు ప్రమాదంలో రంగారెడ్డి జిల్లా తుమ్మలూర్ గేటు సమీపంలో మృతి చెందారు. మంగళవారం మృతుల కుటుంబాలను ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పరామర్శించి ఒక్కొ కుటుంబానికి రూ.15వేల చొప్పున రూ.60వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మృతుల కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని, వారి పిల్లల విద్యాభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు సురేష్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, పంతులనాయక్, రామచంద్రయ్య, లాలు, ఈద మయ్యగౌడ్, శ్రీనివాస్, గణపతి, శేఖర్,అల్లాజీ, ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

పాన్‌గల్,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: మండల పరిధిలోని సాగాపూర్ గ్రామంలో ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించుకున్నారు. మంగళవారం పాఠశాలలో జరిగిన స్వయం పరిపాలన దినోత్సవంలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఉపాధ్యాయుల స్థానంలో వ్యవహరించిన తమ అనుభవాలను తమ తోటి విద్యార్థులతో పంచుకున్నారు.ప్రధానోపాధ్యాయురాలుగా లావణ్య. కలెక్టర్‌గా రీను, డీఈఓ గోవర్ధన్, ఎంఈఓ పి.కిరణ్ లు వ్యవహరించారు. ప్రధానోపాధ్యాయుడు విజయ్ గీత ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి, భాజామైనుద్దీన్‌చ ఆనంద్,జీ.ఎస్.వెంకటేశ్‌లు పాల్గొన్నారు. న్యాయ నిర్ణేతలుగా ఉపాధ్యాయులురవి, బాలరాజు, జయరాంలు ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేసి వారికి బహుమతులు అందజేశారు.

జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకున్న విద్యార్థులు

వీపనగండ్ల,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: వీపనగండ్ల మండల కేంద్రంలోని తూముకుంట గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగాపాఠశాల విద్యార్థులు రకరకాల భోజనాలు తయారు చేసి ఉపాధ్యాయులకు రుచి చూపించడం జరిగింది. పాఠశాలకు వచ్చినవిద్యార్థుల తల్లిదండ్రులువిద్యార్థులు తయారు చేసిన భోజనాలను ప్రతి ఒక్కరు రుచి చూడడం జరిగింది. విద్యార్థులను, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రతిభను కొని యాడారు. గ్రామ సర్పంచ్ మానస మౌలాలి, విద్య కమిటీ చైర్మెన్ జింకరాముడు, హెచ్ఎం శిరీష,రాణి, క్రాంతి కుమార్, అరుణ, మాసూమ్ పాల్గొన్నారు.

వైభవంగా ముగిసిన బ్రహ్మోత్సవాలు

వనపర్తి టౌన్,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: వనపర్తిలోని వల్లభనగర్ లో శ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గత వారం రోజులుగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న స్వామి వారి 46వ బ్రహ్మోత్సవాలు ముగిసాయి. కాగా బ్రహ్మోత్సవాలలో సోమవారం చివరి రోజు స్వామివారికి అభిషేకం, చక్రస్నానం వైభవంగా నిర్వహించారు. సాయంత్రం ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో ఊరేగించారు. అనంతరం ద్వాజావరోహణం పుష్పయాగం తరువాత ఆచార్యులకు సన్మానిస్తూ ఆలయ చైర్మెన్ అయ్

శక్తి కేంద్ర కార్నర్ సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

గట్టు,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: బిజెపి పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు,మాజీ మంత్రి డికె అరుణ ఆదేశాల మేరకు గద్వాల వ్యవసాయ మార్కెట్ మాజీ ఛైర్మన్ నందిన్నె ప్రకాష్‌రావు సూచన మేరకు కెటిదొడ్డి మండలంలోని నందిన్నె, కుచినెర్ల శక్తి కేంద్రంలో శక్తి కేంద్ర కార్నర్ సమావేశం నిర్వహించారు. మండల పరిధిలోని 79,80,81,82,83,84 వార్డులలో ఇంచార్జి నందిన్నె నాగేష్, గురుస్వామి ఆధ్వర్యంలో కార్నర్ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా బిజెపి గద్వాల నియోజకవర్గ ఇంచార్జి రామాంజనేయులు, గద్వాల రాజు పాల్గొన్నారు. నరేంద్ర మోడీ పథకాల గురించి కరోనా టైంలో మన దేశ ప్రజల ప్రాణాలను కాపాడిన నాయకుడు, ఫ్రీ రేషన్ బియ్యం, స్మశాన వాటికలు,మొక్కలు నాటేకార్యక్రమము బిల్లుకేంద్రం ఇస్తుంది. కేంద్రం నుండి అనేక రకాల నిధులు ఇస్తున్నారు. ఆయుష్మాన్ భారత్‌కార్డు, ఐదులక్షల వరకు ఆసుపత్రిలో పని చేస్తుంది. 24 గంటలు కరెంటు ఎక్కడ కెసి ఆర్, రుణ మాఫీ ఎక్కడ కెసిఆర్ వచ్చే ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయా లని అరుణమ్మ గెలుపే ధ్యేయంగా పని చేయాలని అన్నారు. తెలంగాణలో కాషాయం జెండాఎగురవేయాలని అధికారంలోకి బిజెపి పార్టీ వస్తుందని అన్నారు. కార్యక్రమంలో నందిన్నెగ్రామ సర్పంచ్ చిన్న భీమరాముడు,కుచి నెర్ల ఉప సర్పంచ్ నర్సప్ప, బూత్ అధ్యక్షులు దాబశ్రీను, డీలర్ వెంకన్న, శివ కేశవరెడ్డి,కుండశివ, బిజెపిఎంఅధ్యక్షుడు మహదేవ్, దుబ్బ నర్సింహారెడ్డి, ఛైర్మన్ల డ్రైవర్ ఈరన్న, చిన్న నాగేష్, ఆ గ్రామాల బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సైన్స్ ఫెయిర్‌ను సందర్శించిన మండల సింగిల్ విండో డైరెక్టర్

గద్వాల ప్రతినిధి,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: గట్టు విద్యార్థులకు అవగాహన కల్పించడం తో పాటు ఉపాధ్యాయులు ప్రోత్సహిస్తు భావి శాస్త్రవేత్తలు గా ఎది గేలా కృషి చేయాలని గట్టు మండల సింగిల్ విండో డైరెక్టర్ రఘుకుమార్‌శెట్టి అన్నారు. మంగళవారం గట్టు మండలం మాచర్ల గ్రామంలోని గీతం స్కూల్ లో సైన్స్,గణిత, పర్యావరణ ప్రదర్శనను ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన ప్రదర్శనల గురించి అడిగి తెలుసు కుని వారిని అభినందించారు. సింగిల్ విండో డైరెక్టర్ రఘు కుమార్‌శెట్టి మాట్లాడుతూ సైన్స్‌ఫెయిర్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. సైన్స్‌కు సంబంధించిన పరిశోధనలు విస్తృతంగా జరగాలని, ఆ ప్రయోజనాలు మానవాళికి అందాలని, ఆ దిశగా సరికొత్త ఆవిష్కరణలకు విద్యార్థి దశ నుంచే సైన్స్ పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. ఆధునిక, సాంకేతిక రంగాల్లో భారతదేశం అద్భుత ఫలితాలు సాధిస్తుందని, సాంకేతిక పరిజ్ఞానంతో పాటు కూడా వాతావరణ కాలుష్యం కూడా ఎక్కువవుతుందని,కలుషితమైనవాతావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు.విద్యార్థులందరూ సైన్స్ ఫెయిర్‌లో మొక్కుబడిగా కాకుండా ఆసక్తితో ఉత్సాహంగా పాల్గొని సరికొత్త ఆవిష్కరణ లకు నాంది పలికే దిశగా అడుగులు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కృష్ణవర్ణన్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సైఫ్‌ను కఠినంగా శిక్షించాలి

ప్రీతికి నివాళులర్పిస్తున్న దృశ్యం

వెల్దండ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: సీనియర్ విద్యార్థి సైఫ్ వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకున్న మెడికో ప్రీతి కుటుంబానికి న్యాయం చేయాలని, ఆమె మృతికి కారణమైన సైఫ్‌ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎల్‌హెచ్‌ఎస్‌పీఎస్ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు శంకర్ నాయక్ మాట్లాడుతూ వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాలలో పీజీ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థి ప్రీతి వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకుందని, ఉన్నత విద్యలు చదువుతున్న విద్యార్థులపై ర్యాగింగ్‌లు చేయడం సమంజసం కాదన్నారు. ర్యాగింగ్ చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించి ఊరి తీయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కాడురాం, పంతులునాయక్, హరికిషన్, పత్యనాయక్, పాండునాయక్, రవినాయక్, జంగు, తిరుపతినాయక్, పాండునాయక్, లాలునాయక్‌తో పాటు తదితరులు ఉన్నారు.

పేదింటి ఆడబిడ్డ పెళ్లికి టీఎమ్ఆర్ యువసేన అండ..

పెళ్లి కూతురుకి రూ.21వేల నగదును అందిస్తున్న టీఎమ్ ఆర్ సభ్యులు

పెద్దమందడి,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: మండల కేంద్రానికి చెందిన గొల్ల మద్దటి కురుమూర్తి యాదవ్, భాగ్యమ్మ లకు ఇద్దరు కూతుళ్లను 15 ఏళ్ల క్రితమే కురుమూర్తి యాదవ్ మరణించడంతో అన్ని తానై తల్లి తన కూతురు లను ఉన్నత చదువులు చదివిస్తోంది. ప్రస్తుతం డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతున్న పెద్ద కూతురు వ్రావణి కి పెళ్లి చేయాలన్న ఆలోచనతో తెలిసిన బంధు వర్గం ద్వారా ఓ సంబందం చూసి పెళ్లికి అన్ని ఏర్పాట్లు చేసుకుంది. ఈ సమయంలో కూతురు పెళ్లికి ఆర్థిక ఇబ్బందులను గుర్తించి పెద్దమందడి టీఎమ్ఆర్ యువసేన సభ్యులు రూ.21వేల నగదు రూపంలో మంగళవారం ప్రతానంలో పెళ్లికూతురు తల్లికి అందజేశారు. ఆడ కూతురు పెళ్లి చేయాలంటే ఎన్ని ఇబ్బందులు ఉంటాయో గుర్తించి టీఎమ్ ఆర్ యువసేన సభ్యులు చేసిన ఆర్థిక సహాయం తమకు ఎంతగానో ఉపయోగపడిందని కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాఘవేందర్, ట్రైలర్ రవి, మహేష్, నీలం రవి, తెలుగు చంద్రయ్య, తెలుగు బాలు,బోయ స్వామి, కొత్త స్వామి, రమేష్ గౌడ్, పద్మనాభం ఉన్నారు.

ఘనంగా జాతీయ సైన్స్‌దినోత్సవం

దేవరకద్ర,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: దేవరకద్ర మండలం కౌకుంట్లలో మంగళవారం జాతీయ సైన్స్‌దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన సైన్స్ ప్రదర్శన అందరిని ఎంతగానో ఆకట్టుకొంది.ఈ ప్రదర్శనను మండలం వైస్ యంపీపీ తుమ్మల సుజాతశేఖర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్‌హఖ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు ప్రసంగించారు. నిత్యజీవితంలో సైన్స్‌ను వినియోగించుకొని భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదుగడానికి విద్యార్థులు ప్రయత్నించాలని సూచించారు.నో కాస్ట్,లో కాస్ట్ మెటీరియల్‌తో చేసినటువంటి ప్రదర్శన చాలా అద్భుతంగా ఉందన్నారు.ఈ సందర్భంగా ఆయా ప్రదర్శనలు చేసిన విద్యార్థులను వారు అభినందించారు. ఈ ప్రదర్శనను జిల్లా సైన్స్ ఫోరం సభ్యులు మహరాజు పాల్గొని విద్యార్థులు చేసిన నమూనాలను పరిశీలించి ఇవి నేటి సమాజానికి ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పొలైట్‌మాడల్ ప్రవేటు పాఠశాల ప్రిన్స్‌పాల్ గుముడాల రవికుమార్‌గౌడ్,విద్యార్థుల తల్లితండ్రులు,ఉపాధ్యాయులు,ఆయా తరగతుల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి పేదల పాలిట వరం

-ఎంపీ పోతుగంటి రాములు

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న ఎంపీ రాములు

కల్వకుర్తి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: పేద ప్రజలు అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం అధునాతనమైన వసతులతో కూడిన కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజల పాలిటవరమని ఎంపీ పోతుగంటి రాములు అన్నారు. కల్వకుర్తి మండలం పంజుగుల గ్రామానికి చెందిన పర్వీజేగంకు మంజూరైన రూ.23,500లు, ఎస్.భాగ్యలక్ష్మి రూ.6వేల చొప్పున మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరప్రధాయినిగా నిలుస్తోందన్నారు. ప్రమాదాల్లో గాయపడ్డవారు, అనారోగ్యాలతో బాధపడుతున్న వారు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ఆర్థిక సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు ధరఖాస్తు చేసుకునే అవకాశాన్ని సీఎం కల్పించారన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ వల్ల ఎంతో మంది నిరుపేదలు లబ్ధి పొందారని, నిరుపేదలు ఎంతో ధైర్యంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ప్రాణాలతో జీవిస్తున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

కంటి వెలుగును అందరు వినియోగించుకోవాలి

జడ్పీ వైస్ ఛైర్మన్ కొడుగల్ యాదయ్య

కంటి అద్దాలను అందజేస్తున్న దృశ్యం

జడ్చర్ల,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : జడ్చర్ల మండల పరిధిలోని కుర్వపల్లి గ్రామంలో మంగళవారం కంటి వెలుగు కేంద్రాన్ని జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ కొడుగల్ యాదయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించే ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలన్నారు. కంటి పరీక్షలను నిర్వహించి అవసరమైతే కంటిఅద్దాలను అందజేయాలని డాక్టర్ లకు సూచించారు. కంటి పరీక్షలకు వచ్చిన కొందరికి కంటి అద్దాలను ఆయన అందజేశారు. అనంతరం గ్రామంలో నర్సరీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీనివాసులు, ముడా డైరెక్టర్ ఇంతియాజ్ ఖాన్, జంగయ్య, హైమతయ్య, అంగన్‌వాడి టీచర్ భాగ్యమ్మ, గ్రామ పంచాయతీ కార్యదర్శి, దివ్య పాల్గొన్నారు.

స్కాలర్స్ కళాశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

జాతీయ సైన్స్‌ఫెయిర్‌లో విద్యార్థులతో స్కాలర్స్ కాలేజీ యాజమాన్యం

వనపర్తి ప్రతినిధి,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: స్కాలర్స్ జూనియర్ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. నిత్య జీవితంలో సైన్స్ ఆవశ్యకత గురించి వక్తలు మాట్లాడుతూ సి.వి.రామన్ సాధించిన అంతర్జాతీయ జాతీయ ఖ్యాతిని కొనియాడారు. రామన్ ఎఫెక్ట్ పేరుతో సిద్ధాంతం నేటికి పిలేవబడుతుంది అని సి.వి.రామన్ సాధించిన విజయాలను పేర్కొన్నారు. సర్ సి.వి.రామన్ కాంతి పరిక్షేపణం మీద పరిశోధనలు చేసి విజ్ఞాన శాస్త్రంలో నూతన అధ్యాయనికి తెర తీశారని అది నేటికీ ప్రపంచ విజ్ఞాన రంగంలో శిరోధార్జంగా మారిందని పేర్కొన్నారు. భారతీయవైజ్ఞానిక ప్రగతిలో సర్.సి.వి.రామన్,జగదీశ్ చంద్రబోస్ మొదలగుశాస్త్రవేత్తలు భారతదేశ ఖ్యాతిని ఇనుమడింప చేశారు అని పేర్కొన్నారు.

తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన వారితో మాట్లాడుతున్న కలెక్టర్

మహ్మదాబాద్,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: ధరణి పోర్టల్ ఎలా ఉంది? అంతా సక్రమంగానే జరుగుతున్నదా? భూములకు సంబంధించి క్రయ విక్రయాలు సరిగానే అవుతున్నాయా? లబ్దిదారులతో ముఖాముఖి మాట్లాడిన జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ మంగళవారం జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ మహ్మదాబాద్ మండల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తహసిల్దార్ కార్యాలయంలోని తహసిల్దార్, డిప్యూటి తహసిల్దార్ గదితో పాటు, ఇతర విభగాల గదులను తనిఖీ చేశారు. భూమి సక్సేషన్ నిమిత్తమై మహ్మదాబాద్‌కి చెందిన అంజిలమ్మ అనే మహిళ కార్యాలయానికి రాగా ఆమెతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తహసిల్దార్ కార్యాలయానికి ఎందుకొచ్చారని? ప్రశ్నించారు. తన భర్త చనిపోగా తమకు సంబంధించిన భూమిని కూతురు లక్ష్మి పేరుమీద సక్సేషన్ చేసేందుకు కార్యాలయానికి వచ్చామని ఆమె తెలుపగా, ధరణి పోర్టల్ బాగుందా? ఎలా జరుగుతున్నద? మీరు మీ భర్త భూమి నీ కూతురిపై చేస్తున్నారా? అంతా సవ్యంగానే జరుగుతున్నదా? అని కలెక్టర్ ప్రశ్నించారు. ఇందుకు ఆమె మాట్లాడుతూ తహసిల్దార్ కార్యాలయంలో ఎలాంటి ఇబ్బంది లేదని అంతా బాగానేజరుగుతున్నదని తెలిపారు.కార్యక్రమంలో మండల తహసీల్దార్ ఈ. ఆంజనేయులు, ఎంపిఓ శంకర్‌నాయక్, జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

-నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి28 ప్రభాతవార్త: ఇంటర్మీడియట్ పరీక్షలను సజావుగా ప్రశాంత వాతావరణంలో పకడ్బందిగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో అదనపలు కలెక్టర్ ఎస్.మోతిలాల్‌తో కలిసి ఇంటర్ పరీక్షల నిర్వహణపై జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి అధ్యక్షతన కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లాలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల పరీక్షలకు 31 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, 7112 మంది విద్యార్థులు మొదటి సంవత్సరం, 6191 మంది విద్యార్థులు ద్వితీయ సంవత్సరం పరీక్షలకు హాజరవుతున్నారని నోడల్ అధికారి వెంకటరమణ కలెక్టర్‌కు వివరించారు. ఫిబ్రవరి 15వ తేదీ నుంచి ప్రాక్టికల్స్ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు తిరిగి 2 గంటలనుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్‌కు విద్యాధికారి సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 15వ తేదీ నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు నిర్వహించే ఇంటర్‌పరీక్షలకు అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు. ఆర్టీసీ అధికారులు బస్సులను సకాలంలో నడుపాలని, విద్యుత్ శాఖ నిరంతరం విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయతీ, మున్సిపల్ అధికారులు శానిటేషన్ చేపట్టాలని, తాగునీరు సౌకర్యం కల్పించాలన్నారు. ఎండల తీవ్రత ఎక్కువ ఉన్నందున విద్యార్థులకు డీహైడ్రేషన్ సమస్య ఒప్పందం కాకుండా ముందస్తుగానే వైద్య శాఖ శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ఫ్లయింగ్ స్క్వాడ్ పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 12 పోలీస్‌స్టేషన్ పరిధిలో 12 రూట్‌లకు పోలీస్ శాఖ పర్యవేక్షణలో కట్టుదిట్టమైన భద్రత సిబ్బందితో ప్రశ్నపత్రాలు, పరీక్ష కేంద్రాలకు అందించడం, జవాబు పత్రాల ప్యాకింగ్ పటిష్టంగా, సీసీ కెమెరాల పర్యవేక్షణలో చేపట్టాలన్నారు. చీఫ్ సూపరింటెండెంట్‌లతో సమన్వయ సమావేశం నిర్వహించాలని, ఇన్విజిలెటర్స్ అదనంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్, ఇంటర్ నోడల్ అధికారి వెంకటరమణ, విద్యాశాఖఅధికారి గోవిందరాజులు,ఆర్టీసీ డీఎం.ధరమ్‌సింగ్, నాగర్‌కర్నూల్ మున్సిపల్ కమిషనర్ యాదయ్య,విద్యుత్,పంచాయతీ, పోస్టల్ సూపరింటెండెంట్, పోలీస్, వైద్య శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమ్మెను జయప్రదం చేయండి

వనపర్తి టౌన్,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: అంగన్వాడీ ప్రాజెక్టు కార్యాలయంలో అంగన్వాడీ టీచర్ల సమావేశం మంగళవారం ఏర్పాటు చేయడం జరిగింది. ప్రాజెక్టు అధ్యక్షులు జ్యోతి అధ్యక్షతన తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు, సీఐటీయు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు పాల్గొని మాట్లాడారు మార్చి 1, 2,3 తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని 20 డిమాండ్‌ల సాధన కోసం సమ్మె నిర్వహించడం జరుగుతుందని సమ్మెను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.మార్చి 1న వనపర్తి సీడీపీఓ కార్యాలయం ముందు ధర్నా జరుగుతుందని, మార్చి 2,3 తేదీలలో వంటవార్పు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్దఎత్తున జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీ, హెల్పర్లు సెంటర్లు బందు చేసి రివాల్సి ఉంటుందని, అక్కడ పెద్దఎత్తున ధర్నా జరుగుతుందని ఈ ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులు గా గుర్తించాలని నూతన జాతీయ విద్యా విధానాన్ని ఉపసంహరించాలని నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, అంగన్వాడీలకు కేంద్ర ప్రభుత్వం 2018 అక్టోబర్ నుంచి పెంచిన టీచర్ రూ.1500, హెల్పర్ కు రూ.1250 ఏరియర్స్‌తొ సహా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ వనపర్తి టౌన్ నాయకులు విజులత, శ్రీదేవి, కృష్ణవేణి, సునిత, విజయభారతి, రాధ తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు,పురుగుమందుల దుకాణాల తనిఖీ

దేవరకద్ర,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: దేవరకద్రలో మంగళవారం వివిధ పురుగు మందులు, ఎరువుల దుకాణాలను మండల వ్యవసాధికారి రాజేందర్ అగర్వాల్‌తో కలసి ఏడీఏ యశ్వంతరావు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా దుకాణదారులతో ఏడీఏ యశ్వంతరావు మాట్లాడి పలు సూచనలు,సలహాలతో పాటు పలు హెచ్చరికలు చేశారు. పురుగుమందుల, ఎరువుల దుకాణదారులు ఎట్టిపరిస్థితులతో అవకతవకలు పాల్పడరాదన్నారు. పురుగుమందులు,ఎరువుల కొనుగోలు విషయంలో దుకాణ దారులు రైతులకు సహకరించలే తప్ప వారికి నష్టం కలిగే,ఇబ్బందులకు గురిచేసి పనులు చేయరాదన్నారు. ఒకవేళ ఆ విదంగా ప్రవిర్తించినట్లైతే వారిపై ఫర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ 1985 యాక్ట్ ప్రకారం వారి లైసెన్సులను రద్దు చేయడంతో పాటు చట్టపరంగా తగు చర్యలు తీసుకొంటామన్నారు. యూరి యా మరియు ఇతర కాంప్లెక్స్ ఎరువులను అధిక ధరలకు విక్రయించ రాద న్నారు. ఎరువులతో పాటు గుంటటు కిలుగాని, కీటకనాశిని గుళికలుగాని లింకు పెట్టినచో వారిపై ఖచ్చితంగా తగు చర్యలు తీసుకొంటామని వ్యవసా యశాఖ ఏడీఏహెచ్చరించారు.ఇక మీదట తరచూదుకాణాలను ఆకస్మిక తనిఖీ లు చేస్తామన్నారు.ఈ సందర్భంగా ఆయా దుకాణాలలో స్టాక్ వివరాలు స్వయం గా పరిశీలించారు.ఎరువులు,ఫర్టిలైజర్ మందులను పరిశీలించి అన్ని వివరాలు అడిగితెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

అంధత్వ రహిత సమాజ నిర్మాణానికి కంటి వెలుగు

కల్వకుర్తి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త: అంధత్వ రహిత సమాజ నిర్మాణం చేపట్టాలనే రాష్ట్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిందని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పేర్కొన్నారు. పట్టణంలోని 14 వార్డు కనక్యా పరమేశ్వరి దేవాలయ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మంగళవారం స్థానిక వార్డు కౌన్సిలర్ రజియాషాన్ వాజ్ ఖాన్‌తో కలిసి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కళ్యాణ మండపంలో 4 రోజుల పాటు కంటి వెలుగు కార్యక్రమం కొనసాగుతుందన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్‌కుమార్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ షాన్‌వాజ్‌ఖాన్,ఆసుపత్రి సిబ్బంది, వైద్య సిబ్బంది ఉన్నారు.

వసతి గృహాలలో నాణ్యమైన భోజనాన్ని అందించాలి

నారాయణపేట ప్రతినిధి,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సాయంత్రం విడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఎస్సీ, ఎస్టీ, బిసి వసతి గృహాల అధికారులతో వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజన సదుపాయాలను అందించాలన్నారు. జిల్లాలో ఎన్ని ఎస్సీ, ఎస్టీ, బిసి వసతి గృహాలు ఉన్నాయి. అవి ప్రభుత్వ, ప్రైవేట్ గృహాలలో ఉన్నాయా అనే విషయాన్ని కనుక్కున్నారు.హాస్టల్‌లో వసతులపై నివేదిగా ఇవ్వాలన్నారు. వసతి గృహాలలో ఉండి చదువుకునే వాళ్లు ఎట్టి పరిస్థితులలో ఉత్తీర్ణత పొందాలన్నారు. విద్యార్థులకు ట్యూషన్ క్లాసెస్‌లు ఏర్పాటు చేయాలన్నారు. 100 శాతం 10 జిపిఎ వచ్చేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. 7,8,9,10 విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వారిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ఎస్సీ విద్యార్థులస్కాలర్‌షిప్‌వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలన్నారు. బయోమెట్రిక్‌లో వారి వివరాలను నమోదు చేసి బయో మెట్రిక్‌ను ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో జిల్లా బిసి సంక్షేమ అధికారి కృష్ణమాచారి, డిఎస్‌సిడిఓ కన్యాకుమారి, వసతి గృహాలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బావిలో పడి తల్లీ కూతుళ్లు ఆత్మహత్య

వనపర్తి రూరల్,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామంలో విషాదం నెలకొంది. వ్యవసాయబావిలో పడి తల్లీ కూతుళ్లు ఆత్మహత్య చేసుకున్న సంఘటన వెలుగుచూసింది. వివరాలు ఇలా.. బావి లో పడి మృతి చెందిన మహిళ వయస్సు సుమారు (25 నుండి30), పాప వయస్సు (5).వారు బావిలో పడి రెండు రోజులు అయి ఉండవచ్చునని పోలీసులు భావిస్తున్నారు. తల్లీ, కూతురు చనిపోవడంతో గ్రామంలో విషాద చాయలు నెలకొన్నాయి. వారి ఆత్మహత్య ఘటనపై గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

విద్యార్థినులకు పరీక్ష సామాగ్రి అందజేత

పరీక్ష సామాగ్రిని అందజేస్తున్న దృశ్యం

కల్వకుర్తి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: వాసవీక్లబ్, కేసీజీఎఫ్ వనితాక్లబ్ ఆధ్వర్యంలో జోన్ చైర్మన్ ఫ్రెండ్లీ విజిట్‌లో భాగంగా కల్వకుర్తి పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో 90 మంది విద్యార్థినులకు పరీక్ష సామాగ్రిని అందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జోన్ చైర్మన్ పోల విజయ్ కుమార్ హజరై మాట్లాడారు. వాసవీక్లబ్ సేవలు ప్రపంచ వ్యాప్తంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రతి రోజు అవసరం ఉన్న వారికి, పేదలకు కొన్ని కోట్ల రూ॥లు వినియోగిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయు నిర్మల, వాసవి వనితాక్లబ్ అధ్యక్షులు చిదిరే శ్రీలక్ష్మి, శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కల్వ లక్ష్మి ఆంజనేయులు, కోశాధికారి దుగ్గి ధనలక్ష్మి,అశోక్,ఉపాధ్యాయులు శోభారాణి, రాధిక, రామేశ్వరమ్మ, సుజాత, పద్మ, రజిత తదితరులు ఉన్నారు.

కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి

కల్వకుర్తి, ఫిబ్రవరి28 ప్రభాతవార్త: ఐసీడీఎస్ రక్షణ, అంగన్‌వాడీ ఉద్యోగుల హక్కుల సాధన కోసం మార్చి 1,2,3 తేదీల్లో నిర్వహించే రాష్ట్ర వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు పేర్కొన్నారు. అంగన్‌వాడీ టీచర్స్ సమావేశానికి ఆంజనేయులు హాజరై మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు రోజు రోజుకు పెరుగుతున్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని పరిష్కరించేందుకు ప్రయత్నించడం లేదని, నూతన జాతీయ విద్య విధానం ద్వారా ఐసీడీఎస్‌ను నిర్వీర్యం చేసి పేద ప్రజలతో పాటు అంగన్‌వాడీ ఉద్యోగుల ఉపాధికి నష్టం కలిగించే చర్యలు కేంద్ర ప్రభుత్వం చేపడుతుందన్నారు. పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా రూ.26వేలు కనీస వేతనం అందించాలని డిమాండ్ చేశారు. 3 రోజుల